ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైజ్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUSDAY 28TH OCTOBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 207 COST : 3\- KHAMMAM, TELANGANA

మంగళవారం 28 అక్టోబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 207 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ


CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

- వేధింపు మంత్రులను తొలగించండి
- అర్ధరాత్రిళ్లు వారిని పిలిపించుకోవడం ఏమిటి
- కాంగ్రెస్ సర్కార్‌పై మండిపడ్డ కేంద్రమంత్రి బండి

కరీంనగర్,అక్టోబర్27 మహిళా అధికారులను కాంగ్రెస్ మంత్రులు వేధిస్తున్నా రని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇంటికి పిలిచి వార్నిం గ్‌లు ఇస్తున్నారని విమ ర్శిం చారు. అర్ధరాత్రి మహిళా అధికారులను

2వ పేజిలో..




## భారత బోర్డర్ చుట్టూ 36 ఆయుధశాలల నిర్మాణం

హైదరాబాద్,అక్టోబర్27 (అక్షరం న్యూస్)

భారతదేశానికి దాయాది దేశం చైనా తాజాగా మరో తలనొప్పి తెచ్చింది. సరిహద్దు రాష్ట్రమైన మన అరుణాచల్ ప్రదేశ్ బోర్డర్ కు సమీపంలో చైనా ఏకంగా 36 ఎయిర్‌క్రాఫ్ట్ షెల్టర్లు గుట్టుచప్పుడు కాకుండా నిర్మించేసింది. భారత్-చైనా సరిహద్దు అయిన మెక్‌మహాన్ లైన్‌కు అతి సమీపంలో ఎయిర్‌క్రాఫ్ట్ షెల్టర్లు, కొత్త అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లు, కొత్త స్థావరాల నిర్మాణాన్ని చైనా పూర్తి చేసింది.

అరుణాచల్ ప్రదేశ్‌లోని వ్యూహాత్మక పట్టణమైన తవాంగ్ నుండి దాదాపు 107 కిలోమీటర్ల దూరంలో ఉన్న లుంజ్ వద్ద నుంచి భారత బోర్డర్ పొడవునా చైనా ఈ నిర్మాణాలు చేసింది. ఈ బోర్డర్ షెల్టర్లు చైనాకు భారత్ పైకి యుద్ధ విమానాలను, అనేక డ్రోన్ వ్యవస్థలను అత్యంత తక్కువ వ్యవధిలో దాడిచేసే అవకాశాన్ని ఇస్తాయి. అదే సమయంలో భారత్ కు పొరుగుదేశం నుంచి వచ్చిన ముప్పును గమనించి ప్రతిదాడి చేసేందుకు సమయం బాగా తగ్గిపోతుంది. మన అరుణాచల్ ప్రదేశ్, అస్సాం ఎయిర్ బేస్ నుంచి రియాక్ట్ అయ్యేందుకు ఇప్పటి వరకూ ఉన్న సమయం చాలా తగ్గిపోతుంది.

ఈ తాజా చైనా దేశపు నిర్మాణాలు భారత సరిహద్దు ప్రాంతంలో ఉద్రిక్తతలను మరింత పెంచుతున్నాయి. ఉపగ్రహ చిత్రాలు, ఇంటెలిజెన్స్ సమాచారం ఆధారంగా తెలుస్తున్న సమాచారం ఏంటంటే.. ఈ షెల్టర్లు ఆయుధశాలలు భారీ బాంబర్లు, ఫైటర్ జెట్లను మోహరించే

మిగతా 2వ పేజిలో..

# మద్దతు ధరలతో పంటల కొనుగోళ్లు

### కేంద్రమంత్రి చౌహాన్‌ను కోరిన తుమ్మల

హైదరాబాద్,అక్టోబర్27 (అక్షరం న్యూస్)

కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇవాళ(సోమవారం) వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ప్రైస్ సపోర్టు స్కీమ్ కింద పంటల కొనుగోలుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెసర, మినుము పంటలను వందశాతం వరకు, సోయాబీన్‌ను 50శాతం వరకు కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు మంత్రి తుమ్మల. మొక్కజొన్న, జొన్న పంటలను కూడా ప్రైస్ సపోర్టు స్కీమ్‌లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాల కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వానికి విన్నవించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మరోవైపు... ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో పౌరసరఫరాల శాఖ అధికారులతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధికారులకి



మంత్రి తుమ్మల పలు సూచనలు చేశారు. రోడ్లు, కొనుగోలు

కేంద్రాల వద్ద నేలపై ధాన్యం ఉంచవద్దని ఆదేశించారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. పత్తి అమ్మకాల విషయంలో రైతులు నాణ్యత, తేమ శాతం దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డుకు, జిన్నింగ్ మిల్లులకు తీసుకురావడానికి ముందు పత్తిలో తేమశాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. 12 శాతం మించితే కనీస మద్దతు ధర పొందే అవకాశం ఉండదని చెప్పుకొచ్చారు. మార్కెట్ యార్డు, జిన్నింగ్ మిల్లులకు రాకముందే తేమ శాతం చెక్ చేసుకోవాలని సూచించారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. వాతావరణ పరిస్థితులు దృష్ట్యా తేమశాతం ఎక్కువ ఉన్నా పత్తి పంట కొనాలని కేంద్ర ప్రభుత్వంపై తాము ఒత్తిడి తెస్తున్నామని తెలిపారు. ఈ విషయంపై కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ చౌహాన్‌కు

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

హైదరాబాద్,అక్టోబర్27 తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతా వరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో, ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే

మిగతా 2వ పేజిలో..





## డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

- అత్యంత భయంకరమైన ప్రమాదంగా గుర్తించాలి
- ఐపిఎస్ ప్రొబెషనర్లతో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

2వ పేజిలో..

## సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

### కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రస్తుత సిజెఐ గవాయ్

న్యూఢిల్లీ,అక్టోబర్27( అక్షరం న్యూస్)

సుప్రీంకోర్టు కొత్త ప్రధాన నాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం కానున్నారు. ఆయన పేరును సీజేఐ భూషణ్ రామకృష్ణ గవాయ్ కేంద్రానికి సిఫారసు చేశారు. జస్టిస్ సూర్యకాంత్ పేరును ఒక లేఖలో కేంద్ర న్యాయశాఖ మంత్రికి ఆయన తెలియజేశారు. గవాయ్ వారసుడి ఎన్నిక పక్రియను కేంద్ర ఇటీవల ప్రారంభించిన నేపథ్యంలో తాజా పరి ణామం చోటుచేసుకుంది. నిబంధనల ప్రకారం సుప్రీంకోర్టు సీనియర్ జడ్జిని సీజేఐ పదవికి ఎంపిక






## దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

- త్వరలో ఎన్నికలు జరుగున్న రాష్టాల్లో నిర్వహణ
- కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్

2వ పేజిలో..




# తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

### ప్రభుత్వం పరిశీలనలో ఉందన్న మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,అక్టోబర్27అక్షరం న్యూస్)

ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుని తక్కువ వ్యయంతో పునరుద్ధరించేలా తమ ప్రభుత్వం ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నీటిపారుదల ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి ఉత్తమ్ దిశానిర్దేశర చేశారు. సుందిల్లా లింక్ ద్వారా కొత్త అలైన్‌మెంట్‌తో 10 నుంచి 12 శాతం వ్యయం తగ్గే అవకాశం

మిగతా 2వ పేజిలో..

# భారత బోర్డర్ చుట్టూ 36 ఆయుధశాలల నిర్మాణం

➤ మొదటి పేజి తరువాయి

సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఇవన్నీ.. భారత్‌కు సమీపంలోని లాసా లేదా ఇతర చైనా దేశపు ఎయిర్‌బేస్‌లకు అదనపు బలాన్నిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

భారత్-చైనా మధ్య డోక్లాం, గల్వాన్ ఘటనల తర్వాత సరిహద్దు ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో చైనా తాజా చర్యలు మరింత ఆందోళన కలిగిస్తోంది. భారత వైమానిక దళం కూడా సరిహద్దు ప్రాంతాల్లో తన సన్నద్ధతను పెంచుకోవాల్సిన పరిస్థితులు కలుగుతున్నాయి. ఈ నిర్మాణాలు ప్రాంతీయ భద్రతకు కొత్త సవాళ్లను తెస్తున్నాయని, దీనిపై దౌత్యపరమైన చర్చలు అవసరమని విశ్లేషకులు సూచిస్తున్నారు.




## తుపాన్ ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తం

**పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ**

**మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి**

అమరావతి,అక్టోబర్27(అక్షరం న్యూస్)

మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలకు క్షేత్రస్థాయిలో సేవలందించేందుకు పౌర సరఫరాల శాఖ సిద్ధమైందని ఆ శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఏపీవ్యాప్తంగా 12 జిల్లాల్లో తుపాను ప్రభావం అత్యధికంగా ఉందని చెప్పుకొచ్చారు. శ్రీకాకుళం, విజయనగరం, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, వెస్ట్ గోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లా, తిరుపతి జిల్లాల్లో రేపు(మంగళవారం) ఉదయం 9 గంటల నుంచి రేషన్ షాపుల్లో నిత్యావసరాల సరుకులు అందజేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సేవలు అందించేందుకు పౌర సరఫరాలశాఖ సిద్ధంగా ఉందని వివరించారు. 12జిల్లాల్లో 14,145...రేషన్ షాపులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. 7లక్షలమంది లబ్ధిదారులకు ఉపయోగపడేలా నిత్యావసరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. విద్యుత్ సరఫరా లేని ప్రాంతాల్లో జనరేటర్స్ అందుబాటులోకి తీసుకువస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పుకొచ్చారు.జనరేటర్స్‌కు అవసరమైన డీజిల్, కిరోసిన్ కూడా అందుబాటులో ఉంచామని తెలిపారు. 12 జిల్లాల్లో 626 పెట్రోల్, డీజిల్ ఆయిల్ కంపెనీ అవుట్‌లెట్లు ఉన్నాయని వివరించారు. పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా ఉండేందుకు కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి 3,543 లీటర్ల పెట్రోల్, డీజిల్‌ని అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నదాతలకు 30,000 టార్పాలిన్లు అందుబాటులో ఉంచామని... వీటిని వినియోగించుకోవాలని మంత్రి నాదెండ్ల మనోహర్ సూచించారు.

# మహిళా అధికారులకు మంత్రుల వేధింపులు

➤ మొదటి పేజి తరువాయి

ఇంటికి పిలిపించుకోవడం ఏమిటని ప్రశ్నల వర్షం కురిపించారు. అలాంటి మంత్రులను కేబినేట్ నుంచి వెంటనే తొలగించాలని అన్నారు. ఈ మేరకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై కేంద్రమంత్రి బండి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటికే మహిళల నమ్మకం కోల్పోయిందని ఎద్దేవా చేశారు బండి సంజయ్ కుమార్. సోమవారం కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించిన సందర్భంగా మీడియాతో కేంద్రమంత్రి మాట్లాడారు. మహిళా అధికారులపై కాంగ్రెస్ మంత్రుల వేధింపులపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పాలనలో పోలీసులకే రక్షణ లేకుండా పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా అధికారులని వేధింపులకి గురిచేసిన ఆ మంత్రులను వెంటనే బర్తరఫ్ చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయని ఆరోపించారు బండి సంజయ్ కుమార్. రౌడీషీటర్లు పోలీసులపై హత్యాయత్నం చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టింపు లేదా..? అని ప్రశ్నించారు. పట్టపగలు గోరక్షకులపై కాల్పులు జరిపితే ఏం చేస్తున్నారు..? అని నిలదీశారు. తప్పు చేసిన రౌడీషీటర్లకు ఎంఐఎం అండగా ఉంటే వారికే వత్తాసు పలుకుతారా..? అన్ని ÷ర్ అయ్యారు. ఒక వర్గం ఓట్ల కోసం ఎంఐఎం నేతల కాళ్లు పట్టుకునే దుస్థితిలో కాంగ్రెస్ నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. మహిళలు కాంగ్రెస్‌పై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని చెప్పుకొచ్చారు బండి సంజయ్ కుమార్. నెలకు రూ.2, 500లు, తులం బంగారం, స్కూటీపై కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ధ్వజమెత్తారు. యూపీ తరహాలో రౌడీషీటర్లపై ఉక్కుపాదం మోపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. రౌడీషీటర్లు బయటకు రావాలంటేనే గజగజ వణికేలా చేయాలని హెచ్చరించారు. సర్దార్ వల్లభాయిపటేల్ 150వ ఐక్యతా మార్చ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని యువతకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ సర్దార్ వల్లభాయి పటేల్ చరిత్ర తెలుసుకోవాలని బండి సంజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

# తక్కువ వ్యయంతో ప్రాణహిత చేవెళ్ల పునరుద్ధరణ

➤ మొదటి పేజి తరువాయి

ఉందని వివరించారు. భూసేకరణ సగం మేరకు తగ్గే అవకాశం ఉందని తెలిపారు. సుమారు రూ.1,500 నుంచి 1,600 కోట్లు ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. కొత్త అలైన్‌మెంట్ సాంకేతికంగా, బలంగా ఉండేలా రూపకల్పన చేస్తున్నామని పేర్కొ?న్నారు. నీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణతో సమతౌల్యంగా ప్రాజెక్టు రూపకల్పనపై దృష్టి పెట్టామని వెల్లడించారు. తక్కువ పొడవు ఉన్న కాలువలు, టన్నెల్‌లతో నిర్మాణ వ్యయం తగ్గనుందని వివరించారు. పంప్ హౌస్‌ల సంఖ్య 15 నుంచి 10కి తగ్గే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి ఒక్క పంప్ హౌస్ 30మెగావాట్ల సామర్థ్యం ఉంటుందని స్పష్టం చేశారు.విద్యుత్ వినియోగం తగ్గి,నిర్వహణ సులభతరం కానుందని చెప్పుకొచ్చారు. సుందిల్లా లింక్ ద్వారా ప్రాజెక్టు పర్యావరణపరంగా సానుకూల మార్గంలో ముందుకెళ్లనుందని తెలిపారు. కొత్త డీపీఆర్ కోసం భౌగోళిక, సాంకేతిక, పర్యావరణ సర్వేలు మళ్లీ ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ డీపీఆర్ పూర్తయ్యాక రాష్ట్ర క్యాబినెట్ ముందుకు తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. తుమ్మిడి హట్టి బ్యారేజ్ ఎత్తుపై మహారాష్ట్రతో చర్చలు జరుపుతామని తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు ద్వారా 12 లక్షల ఎకరాలకు నీరు, హైదరాబాదుకు తాగునీరు సరఫరా అందించడమ తమ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉద్ఘాటించారు.

## మద్దతు ధరలతో పంటల కొనుగోళ్లు

నిన్న(ఆదివారం) లేఖ రాశామని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం పత్తి రైతులకు గరిష్ఠ మద్దతు ధర అందించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందని ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు పత్తి రైతులు తేమ శాతం 12 శాతం మించకుండా చూసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశర చేశారు

# హైడ్రా పనితీరుపై ప్రజల్లో సంతృప్తి

**• హైడ్రాకు వస్తున్న ఫిర్యాదులే నిదర్శనం**

హైదరాబాద్,అక్టోబర్27 దశాబ్దాల నాటి సమస్యలకు గంటల్లో, రోజుల్లో పరిష్కారం చూపు తోందంటూ పలువురు తమ పనితీరును ప్రశంసిస్తున్నారని హైడ్రా స్పష్టం చేసింది. కబ్జాలు జరుగుతుంటే నగర ప్రజలు చూస్తూ ఊరుకోవడంలేదని.. నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారని తెలిపింది. సోమవారం ప్రజావాణికి 52 ఫిర్యాదులందాయని పేర్కొంది. త్వరితగతిన పరిష్కారం లభిస్తున్నందువల్లే ఫిర్యాదులు చేస్తున్నారని వివరించింది. చాలామంది బాహాటంగా ఫిర్యాదు చేస్తున్నారని.. మరి కొంతమంది తమ వివరాలు బయటపెట్టవద్దని అధికారులకు సూచిస్తున్నారని తెలిపింది. కూకట్‌పల్లిలోని హస్మత్‌పేట గ్రామంలో ప్రభుత్వానికి చెందాల్సిన 10 ఎకరాలు కబ్జా చేసేస్తున్నారంటూ తమకు ఫిర్యాదు అందిందని హైడ్రా స్పష్టం చేసింది. తూములు మూసేసి, అలుగులు ఎత్తు పెంచడంతో చెరువు పై భాగంలో ఉన్న భూములు, లే ఔట్‌లు నీట మునగుతున్నాయని కొంతమంది కంప్లైంట్ చేసినట్లు తెలిపింది. మరికొంత మంది చెరువుల్లో మట్టి పోసి ఎకరాలకొద్దీ కబ్జా చేస్తున్నారని ఫిర్యాదు చేసినట్లు వివరించింది. ఈ ఫిర్యాదులను కమిషనర్ రంగనాథ్ నేరుగా పరిశీలించి సంబంధిత అధికారులకు పరిష్కార బాధ్యతలను అప్పజెప్పారని తెలియజేసింది. శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామం పరిధిలోని సరసింహకుంట తూములు మూసేసి.. అలుగు ఎత్తు పెంచడం వల్ల ఎఫ్‌టీఎల్ కంటే ఎక్కువ నీరు నిలిచి తమ పంట పొలాలు మునిగిపోయాయని ఆ గ్రామ ప్రజలు హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదు అందింది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాలిటీ, మండలంలోని బీరంగూడలో ఉన్న శాంబుని కుంట కబ్జాలకు గురి అవుతోందని స్థానికులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. సాగర్‌రోడ్డులో ఉన్న యశోదనగర్ కాలనీలో శివారు ఇంటి స్థలాల వారు రోడ్డును కలిపేసుకుని దారి లేకుండా చేస్తున్నారని యశోదనగర్ కాలనీ రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కూకట్‌పల్లి ప్రాంతంలో పరికి చెరువులో సుమారు 12 ఎకరాల మేర రాత్రికి రాత్రి మట్టిపోసి నింపుతున్నారని.. నంబరు ప్లేటు లేని వాహనాలను వినియోగిస్తున్నారని అక్కడి నిర్వాసితులు ఫిర్యాదు చేశారు.

# డిజిటల్ అరెస్ట్‌లపై అవగాహన కలిగించాలి

న్యూఢిల్లీ,అక్టోబర్27 పజలను చైతన్యం చేయడంతోనే డిజిటల్ అరెస్ట్ ముప్పును ఛేదించవచ్చని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఇందుకు పోలీస్ శాఖ చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. రాష్ట్రపతి భవన్‌లో ప్రొబేషనరీ ఐపీఎస్‌లను ఉద్దేశించి ప్రసంగించిన ముర్ము ఈ వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ..భారీ మొత్తంలో డబ్బును కాజేస్తుండడంపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆందోళన వ్యక్తం చేశారు. డిజిటల్ అరెస్టును ప్రజలకు ఉన్న అత్యంత భయంకరమైన ప్రమాదాల్లో ఒకటిగా పేర్కొన్నారు. ఇటువంటి వాటిని ఎదుర్కోవాలంటే సైబర్ నేరాలపై ప్రజలకు పోలీసులు సరైన అవగాహన కల్పించాలన్నారు. పోలీసుల పట్ల ప్రజలకు భయం ఉండకూడదని, వారు తమకు రక్షణగా నిలుస్తారనే గౌరవం ఉండాలని పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు వీడియో కాల్స్ చేసి..తాము పోలీసులమని బెదిరిస్తారని.. తాము చెప్పినట్లు చేయకపోతే డిజిటల్ అరెస్టు చేస్తామని భయపెడతారని ద్రౌపదీ ముర్ము అన్నారు. ఇటువంటి సమయాల్లో ప్రజలు చాకచక్యంగా వ్యవహరించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ డిజిటల్ అరెస్టు ప్రభావం పోలీసు వ్యవస్థపైనా అధికంగా ఉంటుందన్నారు. సైబర్ నేరగాళ్లు పోలీసుల మాదిరి ప్రజలను నమ్మించి మోసం చేయడంతో.. అసలైన పోలీసులు ఎవరనే విషయాన్ని కూడా వారు గ్రహించలేకపోతారన్నారు. దీనిని నివారించాలంటే సైబర్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, పోలీసులు నూతన సాంకేతికతపైనా పట్టు సాధించాలని సూచించారు.

# సుప్రీంకోర్టు తదుపరి సిజెఐగా జస్టిస్ సూర్యకాంత్

➤ మొదటి పేజి తరువాయి

చేస్తారు. ప్రస్తుతం అత్యున్నత న్యాయస్థానంలో జస్టిస్ కాంత్ సీనియర్ మోస్ట్ న్యాయమూర్తిగా ఉన్నారు. గవాయ్ నవంబర్ 23న పదవీ విరమణ చేయనున్నారు. దీంతో దేశ 53వ సీజేఐగా జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపడతారు. 2027 ఫిబ్రవరి 9వ తేదీ వరకూ ఆయన ఈ పదవిలో ఉంటారు. హర్యానాలోని హిస్సార్‌లో 1962 ఫిబ్రవరి 10న జస్టిస్ సూర్యకాంత్ జన్మించారు. 2019 మే 24న సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయ్యారు. 370వ అధికరణ రద్దు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, అవినీతి, పర్యావరణం, లింగ సమానత్వం వంటి కీలక తీర్పులు ఇచ్చిన ధర్మాసనాల్లో ఆయన ఉన్నారు. ఎన్నికల జవాబుదారీతనంపై తన నిబద్ధతను చాటుకుంటూ బిహార్ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది వివరాలను వెల్లడించాలని ఇటీవల ఎన్నికల కమిషన్‌ను ఆయన ఆదేశించారు. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్‌తో సహా బార్ అసోసియేషన్లలో మూడింట ఒక వంతు సీట్లు మహిళలకు రిజర్వ్ చేయాలని చారిత్రక ఆదేశాలు సైతం ఇచ్చారు. 2022లో ప్రధాని నరేంద్ర మోదీ పంజాబ్ పర్యటనలో భద్రతా లోపాలపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని ఆదేశించిన ధర్మాసనంలో ఆయన కూడా ఉన్నారు. రక్షణ బలగాలకు ఓఆర్‌ఓపీ స్కీమ్‌ను సైతం ఆయన ధ్రువీకరించారు. పెగాసస్ స్పైవేర్ కేసును విచారించిన ధర్మాసనంలోనూ జస్టిస్ సూర్యకాంత్ ఉన్నారు.

# దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా సవరణ

న్యూఢిల్లీ,అక్టోబర్27(అక్షరం న్యూస్)

దేశవ్యాప్తంగా ఎన్నికల జాబితాలలో సవరణలను చేపట్టనున్నట్టు కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. తొలిదశ బీహార్‌లో విజయవంతంగా ముగిసిందని మలిదశ త్వరలో ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో నిర్వహిస్తామని అన్నారు. సోమవారంనాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆ వివరాలను సీఈసీ వెల్లడించారు. రెండో విడతలో 9 రాష్ట్రాలు, 3 కేంద్ర పాలిత ప్రాంతాలు ఉంటాయని చెప్పారు. వీటిలో పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. వివిధ రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితాను నవీకరించడం, ధృవీకరించడం, అనర్హులైన ఓటర్లను తొలగించడం, నిజమైన ఓటర్లను మాత్రమే జాబితాలో ఉంచడానికి ఎన్నికల కమిషన్ ఈ పక్రియ చేపడుతోంది. ఎన్నికల జాబితా క్వాలిటీపై ప్రతి ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు లేవనెత్తుతున్నందున ఎస్ఐఆర్ పక్రియ చేపట్టడం అవసరమైందని సీఈసీ చెప్పారు. 1951 నుంచి 2004 వరకూ 8 సార్లు ఎస్ఐఆర్ నిర్వహించామని, చివరిసారిగా 21 ఏళ్ల క్రితం 2002-2004 మధ్య చేపట్టామని చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల బిహార్‌లో తొలి విడత ఎస్ఐఆర్ పూర్తి చేసినట్టు చెప్పారు. ఎస్ఐఆర్ ఫేజ్-2 షెడ్యూల్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకారం అక్టోబర్ 28 నుంచి నవంబర్ 3 వరకూ ప్రింటింగ్/ ట్రైనింగ్ ఉంటుంది. నవంబర్ 4 నుంచి డిసెంబర్ 4 వరకూ హౌస్ టు హౌస్ ఎన్యూమరేషన్ ఫేజ్ ఉంటుంది. హియరింగ్/వెరిఫికేషన్ పక్రియ డిసెంబర్ 9 నుంచి 2026 జనవరి 31 వరకూ జరుగుతుంది. 2026 ఫిబ్రవరి 7న తుది ఎన్నికల జాబితా విడుదలవువుంది.రెండో విడత ఎస్ఐఆర్ జరుగనున్న రాష్ట్రాల్లో ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్ , తమిళనాడు, గోవా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, గుజరాత్, కేరళ, రాజస్థాన్ ఉన్నాయి. కేంద్ర పాలిత ప్రాంతాల్లో అండమాన్ నికోబార్ ఐలాండ్స్, లక్షద్వీప్, పుదుచ్చేరి ఉన్నాయి.

# తెలంగాణలో రాగల నాలుగు రోజులు భారీ వర్షాలు

➤ మొదటి పేజి తరువాయి

అవకాశం ఉందని అంచనా వేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.మంగళవారం పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో అక్కడక్కడ అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. మంచిర్యాల, నిర్మల్, కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు పడుతాయని చెప్పింది. గురు, శుక్రవారాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది.

# హమాలీల కూలీల రేట్లు పెంచాలని కోరుతూ వినతిపత్రం



**మహబూబాబాద్ /కేసముద్రం అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :**

–కేసముద్రం మండలం తహసిల్దార్ కి ఏ ఐ సి టి యు కార్మిక సంఘం అనుబంధం గ్రామీణ హమాలీల, కూలి ల రేట్లు పెంచాలని కోరుతూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి హమాలీల రేట్లు పెరగకుండా ఉండడం మూలంగా వారి యొక్క జీవనోపాధి ఇబ్బందిగా మారిందని కాబట్టి కోఆపరేటివ్ బ్యాంకుల ద్వారా అదేవిధంగా ఐకెపి సెంటర్ల నుండి రాష్ట్ర ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేయిస్తుందని ఆయా సెంటర్లలో పనిచేసేటువంటి హమాలీలకు,కూలీలకు, కాంట, లోడింగ్,లారీలకు టార్పాల్ కప్పడం,తాడు కట్టడం, తదితర పనుల కింద బస్తా ఒకటికి 18- 50 పైసలు చొప్పున ఇస్తున్నారని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా బస్తా ఒక్కంటికి 25 రూపాయల చొప్పున ఇవ్వాలని ఆ విధంగా రేట్లు పెంచాలని తహసిల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుందని లేనియెడల ఉద్యమాలు చేపడతామని ఆయన తెలియజేశారు. ఈనాటి ఈ వినతి పత్రం ఇచ్చే కార్యక్రమంలో పాల్గొన్నవారు: సకినాల నరేష్, బట్టు మురళి, కొమ్ము అనిల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కదంబ పూర్ గ్రామంలో మార్కెట్ 2.ను ప్రారంభించండి.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 27,అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం కదంబ పూర్ గ్రామంలో సుమారు 2300 ఎకరాలకు పైగా పంటలు పండే వరి ప్యాడ్ కి సరిపడా 2 వ మార్కెట్ టు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ డి.సిఒ సహకార సంఘం చైర్మన్ సిఓ అధికారులకు విజ్ఞప్తి చేయగా జిల్లా అధికారులు స్పందించి కదంబ పూర్ గ్రామంలో 2వ నంబర్ మార్కెట్ చేస్తూ ప్రొసీడింగ్స్ ఇచ్చారని, ప్రస్తుతం 2 వ మార్కెట్ కూడా పని చేసే విధంగా చర్యలు తీసుకుని రైతులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తూ సహకార సంఘం చైర్మన్ సి.ఓ కు కదంబ పూర్ రైతులు వినతి పత్రం అందచేశారు.ఈ కార్యక్రమంలో గోస్కుల రాజయ్య ,తొంటి బీరయ్య. కడారి సునీల్. పెద్ది సదయ్య. కర్రె గట్టయ్య. మీస సంతోష్ గోస్కుల తిరుపతి గోస్కుల జగ్గయ్య గోస్కుల కొమురయ్య. గోస్కుల ఐలయ్య అప్పల శ్రీను. తొంటి రాజయ్య మీస రాజయ్యతొంటి తిరుపతి తొంటి రవి. తదితరులు పాల్గొన్నారు

# క్రికెట్ పోటీలలో బాలికల హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా),అక్టోబర్ 27,అక్షరం న్యూస్.**

క్రికెట్ పోటీలలో సుల్తానాబాద్ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక య్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జె ఎన్ టి యు కళాశాలలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి 14, 17 సంవత్సరాల బాల బాలికల క్రికెట్ పోటీలలో సుల్తానాబాద్ గర్ల్స్ హైస్కూల్ పాఠశాల విద్యార్థులు 17 సంవత్సరాల విభాగంలో టీ.వైష్ణవి,స్. సాత్విక 14 సంవత్సరాల విభాగంలో టీ. దిశాంత్ అత్యంత చక్కటి ప్రతిభ కనబరిచి ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక య్యారు.ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి దివాకర్,ఫిజికల్ డైరెక్టర్ జి.వెంకటేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ మండల కార్యదర్శి



**జనగామ జిల్లా / రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) అక్టోబర్ 27 :**

మండలంలోని ఖిలాషాపురం గ్రామానికి చెందిన కామ్రేడ్ జిట్టే నర్సయ్య సోమవారం అకాల మర

ణం చెందాడు.అయన మరణ వార్త తెలుసుకున్న సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి గ్రామానికి చేరుకొని నర్సయ్య మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా నాయకులు చంద్రయ్య, నాయకులు సిలుగల మల్లేష్,రవి, ఉడుత మల్లేష్,శాగ యాదగిరి, ఉడుత నాగయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కావటి రాజయ్య,జిట్టే వీరస్వామి తదితరులు ఉన్నారు

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తాను...

**రామగుండం నియోజకవర్గంలో దీర్ఘ కాలిక ప్రయోజనాలు.. ఎమ్మెల్యే మక్కాన్సింగ్**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో రామగుండం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్అన్నారుపెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ సింగరేణి, ప్రభుత్వ నిధులతో నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గడిచిన రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం నుండి దాదాపు 800 కోట్ల రూపాయలు అభివృద్ధి కోసం మంజూరి చేయించినట్లు ఆయన చెప్పారు. మెడికల్ కళాశాలకు అనుబంధంగా నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేసి రామగుండంను మెడికల్ హబ్ గా తీర్చిదిద్దనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీంతోపాటు ప్రభుత్వం నిధులతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను నిర్మించి ఎడ్యుకేషనల్ హబ్ గా మారుస్తామన్నారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతాన్ని రూరల్ ఏరియాలకు అనుసంధానం చేస్తూ రోడ్లను నిర్మిస్తున్నామన్నారు. కమర్షియల్ కాంప్లెక్స్ లు నిర్మించి వ్యాపార అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సహకారంతో1ఐ800 రామగుండం బి పవర్ హౌస్ నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. సింగరేణి, ఎన్టీపీసీ సంస్థలకు అనుబంధం పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధిని ఓర్వలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు



కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లుతున్నారని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అసహన వ్యక్తం చేశారు. వందల కోట్లతో అభివృద్ధి చేస్తుంటే ఎమ్మెల్యే తట్టెడు మట్టి తీయలేదని అసత్యాలను ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. అభివృద్ధిలో కొంతమందికి స్వల్ప నష్టం కలిగినా, దీర్ఘకాలికంగా మెజారిటీ ప్రజలకు లాభం జరుగుతుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని, రామగుండం పూర్వ వైభవం కోసం కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి స్వామి బొంతల రాజేష్ కాల్వ లింగస్వామి ముస్తఫా రమేష్ మాజీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు సోషల్ మీడియా విభాగం తదితరులు ఉన్నారు

# లాటరీ ద్వారా పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపు ఖరారు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ**

**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27 అక్షరం న్యూస్**

లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా పెద్దపల్లి జిల్లాలో మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తెలిపారు.సోమవారం బంధంపల్లిలోని స్వరూప గార్డెన్స్ లో నిర్వహించిన మద్యం (ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ మాట్లాడుతూ,లి జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపుల్లో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు గౌడ కులస్థులకు 13 షాపులు, ఎస్సీలకు 8 షాపులు రిజర్వ్ చేసి సదరు షాపులను లాటరీ ద్వారా కేటాయించామని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న 74 ఏ4 మద్యం షాపులకు 1507 దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పద్ధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను



వీడియోగ్రఫీ చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్నవారు ప్రభుత్వం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని సూచించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి,దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలి

**... రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**లిలి100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ఓపెన్ చేయాలి**

**లిలిరాబోయే 2 రోజుల పాటు తుపాన్ కారణంగా భారీ వర్షాలు కురిసే అవకాశం**

**లిలి2 రోజుల పాటు పంట కోతలు వాయిదా వేసుకోవాలి**

**లిలిపత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వర రావు**




**పెద్దపల్లి, ప్రతినిధి అక్టోబర్ 27 అక్షరం న్యూస్**

తుఫాన్ కారణంగా కురిసే అకాల వర్షాలతో పంట నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం హైదరాబాద్ నుంచి పత్తి , ధాన్యం, మొక్కజోన్న వంటి పంటల కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామ కృష్ణారావు, ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిరాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ,లి రాబోయే 2 రోజుల పాటు తుపాన్ ప్రభావంతో మన రాష్ట్రంలో అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వరి, పత్తి, మొక్కజోన్న పంట కొనుగోలు కేంద్రాల వద్ద వర్షాల కారణంగా ఎటువంటి నష్టం వాటిల్లకుండా జిల్లా కలెక్టర్ లు జాగ్రత్తలు పాటిస్తూ చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం 100% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఓపెన్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో మౌలిక వసతుల కొరత ఎక్కడైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు.

పంట కొనుగోలు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలు, వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు సివిల్ సప్లై కమిషనర్ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. పంట కొనుగోలు విషయంలో చిన్న తప్పు, అక్రమాలకు కూడా ఆస్కారం లేదని, ఎవరైనా సరే కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. లిలిమంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ,లి తుఫాన్ ప్రభావంతో రాబోయే 2 రోజుల పాటు తూర్పు తెలంగాణ ప్రాంతంలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పంట కోతలు వాయిదా వేయాలని మంత్రి రైతులకు విజ్ఞప్తి చేశారు. కోతలు చేసిన మొక్కజోన్న, వరి వంటి పంటలు నాణ్యతా ప్రమాణాలు ఉంటే వెంటనే కాంటా వేసి కొనుగోలు చేయాలని, పంట తరలింపుకు వాహనాల సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. మార్కెట్ కు చేరిన పంట అకాల వర్షాలకు తడవకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించామని నిజామాబాద్, ఆదిలాబాద్ ప్రాంతాలలో సోయాబీన్ పండ్లను కొనుగోలుకు సైతం కేంద్రాలు ఏర్పాటు చేయాలని సంబంధిత కలెక్టర్ లకు మంత్రి తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల కులాల వద్ద తేమ శాతం పరిశీలించి నాణ్యత ప్రమాణాలు ఉంటేనే కొనుగోలు కేంద్రాలకు పంట తీసుకుని వచ్చేలా చూడాలని అన్నారు . వాతావరణ పరిస్థితులను గమనిస్తూ పత్తి, వరి పండించిన రైతులు తమ పంట ఉత్పత్తులను ఆరబెట్టుకోవాలని మంత్రి సూచించారు.

12% కంటే ఎక్కువ తేమ ఉంటే సిసిఐ కేంద్రంలో పత్తి కొనుగోలు చేయరని అన్నారు. మన రైతులకు నష్టం కల్గవద్దని వీలైనంతవరకు పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని, బోర్డర్ జిల్లాలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి మన దగ్గర పంట అమ్ముకోకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. లిసీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ,లి ధాన్యం, పత్తి, మొక్కజోన్న పంటలను రైతుల దగ్గర నుంచి ప్రభుత్వం మద్దతు ధర అందించి పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తుందని అన్నారు. రాబోయే 45 రోజుల నుంచి 2 నెలల కాలంలో ధాన్యం కొనుగోలు ఉధృతంగా జరుగనుందని, అధికారులు అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటూ సజావుగా కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో సిసిఐ కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు



ధర చెల్లించి రైతుల నుంచి పత్తి కొనుగోలు చేస్తున్నామని అన్నారు. రాబోయే 2 నుంచి 3 రోజుల పాటు ఏపి లో వస్తున్న తుపాన్ ప్రభావం మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలపై అధికంగా పడే అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టం కాకుండా జాగ్రత్తపడాలని సీఎస్ సూచించారు. నల్గొండ నమస్తే తెలంగాణ ఎడిషన్ లో కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి రైతుల దగ్గర నుంచి అక్రమంగా డబ్బులు తీసుకుంటున్నట్లు వార్త ప్రచురితమైందని, దీనిపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వాస్తవం అని తెలిస్తే సంబంధిత అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సి ఎస్ ఆదేశించారు. కపాస్ కిసాన్ యాప్ ద్వారా ప్రస్తుతం పత్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ జరుగుతుందని, ప్రతి గ్రామం లో వ్యవసాయ విస్తరణ అధికారుల ద్వారా రైతుల అప్ డేట్ మొబైల్ నెంబర్ వివరాలు సేకరించి షెడ్యూల్ ప్రకారం పత్తి కొనుగోలు జరిగేలా చూడాలని అన్నారు. కపాస్ కిసాన్ యాప్ లో కౌలు రైతుల వివరాలను ప్రత్యేకంగా నమోదు చేసేందుకు వ్యవసాయ విస్తరణ అధికారుల లాగిన్ లో అవకాశం కల్పించామని అన్నారు. పతి పంట పండించిన కౌలు రైతులు తమ వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారికి అందించాలని సిఎస్ తెలిపారు. సమావేశంలో రోడ్డు రవాణా అధికారి రవాణా, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీకాంత్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## బీజేపీ జిల్లా అధ్యక్షుల మాతృమూర్తి దశదిన ఖర్మకు హాజరైన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని టౌన్ కేసముద్రం లో మహబూబాబాద్ జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు మాతృమూర్తి వల్లబు లక్ష్మి దశదిన ఖర్మ కు కాంగ్రెస్ మండల నాయకులు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి నీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో ధార ఇందు భారతి,గడ్డం అశోక్,సింగారపు సతీష్, కాలేరు నెతాజీ, బానోత్ నరేష్, రంగు రాము అలిసిరి రవి బాబు తదితరులు ఉన్నారు.






## రైతు నేస్తం కార్యక్రమానికి రైతులంతా పాల్గొనాలి ఏవో భాస్కర్

**ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 27(అక్షరం న్యూస్)**
రైతు నేస్తం కార్యక్రమం నేడు ఓదెల మండలంలోని గుండ్లపల్లి ఓదెల పోత్కపల్లిరైతు వేదికల్లోహైదరాబాద్ నుండి వ్యవసాయ డైరెక్టర్ గోపి ఐఏఎస్ దృశ్య శ్రావణ మాధ్యమం ద్వారా పత్తి, మొక్కజొన్న కొనుగోళ్ల పై సలహాలు సూచనలు మరియు మొక్కజొన్న పంటల మద్దతు ధర కొనుగోళ్లపై రైతులకు సలహాలు సూచనలుచేసే కార్యక్రమం రైతు వేదికలో ప్రసారం చేయడం జరుగుతుంది అని అన్నారు రైతులంతా ఈ రైతు వేదికలో చేరుకొని కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా ఏవో భాస్కర్ తెలియజేశారు.



## జాటోత్ భాస్కర్ పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

**మహబూబాబాద్ /కేసముద్రం అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :-**
కాట్రపల్లి గ్రామపంచాయతీ శివారు భవాని గడ్డ తండాలోని జిల్లెల్ల తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ వార్డు నెంబర్ జాటోత్ చంద్రు నాయక్ కుమారుడు జాటోత్ భాస్కర్ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ శాసనసభ్యులు భూక్య మురళీనాయక్ సోమవారం మృతుడి స్వగృహానికి వెళ్లి వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని ఇచ్చారు.



అలాగే జాటోత్ భాస్కర్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. ఎమ్మెల్యే మురళీనాయక్ వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దశ్రు నాయక్, పాల్వాయి, వెంకట్ రెడ్డి, సిరికొండ మల్లయ్య, బూర బిక్షపతి, చాగంటి యాదగిరి కాంగ్రెస్, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు జల్లే యాకాంబరం, ఉపాధ్యక్షులు పుట్ట ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు, జాటోత్ లక్ష్మణ్, అడప రవీందర్ ధరావత్ రాజు, శీలం యాదగిరి తండా వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడిని పరామర్శించిన ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్




**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన బీజేపీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు మాతృ మూర్తి వల్లభు లక్ష్మి ఇటీవలే మృతి చెందగా.. మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీ నాయక్ సోమవారం వల్లభు వెంకటేశ్వర్లు స్వగృహానికి వెళ్లి వల్లభు లక్ష్మి చిత్రపటం వద్ద పువ్వులను ఘటించి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వల్లభు లక్ష్మి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు ,బండారి దయాకర్, దస్రునరి మాజీ ఉపా సర్పంచ్ బానోత్ వెంకన్న, విక్కీ, వసంత రావు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా "నెక్సన్ పెయింట్ షోరూం" ప్రారంభోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు, అటవీశాఖ డెవలప్మెంట్ చైర్మన్ పోదేం వీరయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 27/ అక్షరం న్యూస్ :**
పట్టణంలోని బ్రిడ్జి సెంటర్ నందు ఎస్.ఎల్.బి.టి పెయింట్స్ %c% జనరల్ వారు "నెక్సన్ షోరూం" ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రారంభోత్సవ వేడుకలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, రాష్ట్ర అటవీ శాఖ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భద్రాచలంలో టెక్నాలజీతో కూడుకున్న "నెక్సన్ షోరూం" ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎల్బీటీ అధినేతలు సెట్టి వేణు, భూమా తేజ లు ఎమ్మెల్యే వెంకటరావుకి, పొదెం వీరయ్య కు శాలువతో సత్కరించారు. అనంతరం పట్టణ ప్రముఖులు, వివిధ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, బంధువులు ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందే..

**బీసీ రిజర్వేషన్ల కోసం ఐక్యంగా పోరాడుదాం. పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 27 అక్షరం న్యూస్!**
బీసీలకు జనాభా దామాషా ప్రకారం 42శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్దంగా అమలు చేసి తీరాల్సిందేనని, పార్టీ పరంగా ఇస్తామనడానికి బీసీలు బిక్షగాళ్లు కాదని పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్ దాసరి ఉష అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని ఆర్కే గార్డెన్స్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ... బీసీలకు 42శాతం రిజర్వేషన్లు వచ్చే వరకు పార్టీలకు అతీతంగా జిల్లాలోని బీసీలందరినీ కలుపుకపోయి, బీసీల హక్కుల కొరకు పోరాటం చేస్తామని బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి కులసంఘానికి ఒక్కరి చొప్పున అందరికి ప్రాతినిధ్యం కల్పించేలా జిల్లా కార్యవర్గంను ఏర్పాటు చేసుకోని బీసీ రిజర్వేషన్ల కోసం కొట్లాడుతామన్నారు. త్వరలోనే అన్ని కులసంఘాలు, బీసీ సంఘాల నేతలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలా ముందుకు పోవాలనేదాని పై కార్యాచరణ రూపొందించుకుంటామని తెలిపారు. ఉన్నత విద్యావంతురాలైన నన్ను గుర్తించి పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ చైర్మెన్గా అవకాశం కల్పించిన ఆర్ కృష్ణయ్య గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాన్నారు. తన పై రాష్ట్ర బీసీ జేఏసీ నమ్మకంతో పెట్టిన బాధ్యతను నెరవేరుస్తానని ఆమె అన్నారు. బీసీ జేఏసీ చైర్మెన్గా ఎన్నికైన దాసరి ఉషను పలు బీసీ సంఘాలు, కులసంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్ల సమ్మయ్య, గాండ్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సతీష్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ సక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్, జావత్ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఎండి అబ్దుల్ జావిద్, జడ్పిటిసి బంధం రామ్మూర్తి, కౌన్సిలర్ మహంత కృష్ణ యాదవ్, మాజీ కౌన్సిలర్ లైసెట్టి భిక్షపతి, జక్కని సంజయ్ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ నిఖిల్ కుమార్ యాదవ్, బొల్లం భూమేష్, గాండ్ల సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు, బొల్ల ఐత్తుల భూమయ్య తెలంగాణ రాష్ట్ర బీసీ సంఘం పెద్దపల్లి జిల్లా కార్యదర్శి, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున్ , తిరుపతి పూసల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,పోసాని శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షులు, మిట్టపల్లి శ్రీనివాస్ మీసేవ సంఘం మండల అధ్యక్షులు, శ్రీనివాస్ ముదిరాజ్ ముదిరాజ్ నాయకులు, వీరం రవి మున్నూరు కాపు సంఘం ఓదెల మండల ఉపాధ్యక్షులు, పద్మశాలి సంఘం పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు బత్తుల రమేష్, కోమటిపల్లి సదానందం, మెరుగు లింగయ్య, దొడ్డి అశోక్, పాల్గొన్నారు.

## రైతుకు మద్దతు ధర పొందే విషయంలో శిక్షణ కార్యక్రమం

**మహబూబాబాద్/కేసముద్రం/అక్టోబర్ 27/అక్షరం న్యూస్:-**
జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ ఆదేశాల మేరకు కేసముద్రం రైతు వేదిక యందు వ్యవసాయ శాఖ మరియు రెవెన్యూ శాఖ, సహకార శాఖ,పంచాయత్ రాజ్ శాఖ మరియు పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ఈ వానాకాలం 2025 సీజన్ గాను వరి ధాన్యం కొనుగోలు పై మండలంలోని కొనుగోలు సెంటర్ ఇన్చార్జ్ లకు హార్వెస్టర్ల యజమానులకు నాణ్యత ప్రమాణాల మీద రైతుకు మద్దతు ధర పొందే విషయంలో శిక్షణ కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం వరి పంటకు 2025 26 వానకాలం సీజన్ గాను గ్రేడ్ ఏ రకానికి 2389 రూపాయలు అదేవిధంగా సాధారణ రకానికి 2369 క్వింటాల్ కు ప్రకటించడం జరిగింది. ప్రభుత్వం సన్నధాన్యానికి మద్దతు ధరతో పాటు కింటాకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నందున రైతులు ధాన్యానికి కొనుగోలు సెంటర్లు తీసుకువచ్చే ముందు 17 శాతం లోపు తేమ ఉండేటట్లుగా చూసుకోవాలని రైతులు వారి చెలక వద్దనే కోసినటువంటి ధాన్యానికి, తూర్పాలు పట్టుకొని మట్టి పెల్లలు,చెత్తాచెదారం లేకుండా 17 శాతం లోపు తేమ ఉండేటట్లు చూసుకున్న తర్వాత మాత్రమే ధాన్యం కొనుగోలు సెంటర్లు తీసుకురావాలని మండల వ్యవసాయ అధికారి కేసముద్రం తాసిల్దార్ తెలిపారు. ధాన్యం కొనుగోలు సెంటర్లో కావలసినటువంటి గన్ని బ్యాగులు, తార్పల్లి సీట్లు మాయిచ్చర్ మిషన్లు, ఎలక్ట్రిసిటీ, నీటి వసతి మైంటైన్ చేయాలని తాసిల్దార్ కేసముద్రం సొసైటీ సీఈఓ లకు తెలియజేయడం జరిగింది. హార్వెస్టర్ యజమానులు పంట కోత చేసే ముందు హార్వెస్టర్ ఫ్యాన్ స్పీడు 18 నుంచి 20 ఆర్పిఎం ఉండేటట్లు చూసుకోవాలని , ఎట్టి పరిస్థితిలో పచ్చిగా ఉన్నప్పుడు వరి కోతలు చేపట్ట రాదని వారు తెలియజేశారు. కేసముద్రం ఎంపీడీఓ క్రాంతి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను రైతులు పాటించి ధాన్యము కొనుగోలు సెంటర్ కు వచ్చే విధంగా సెంటర్ ఇన్చార్జిలు మరియు జి పి ఓ లు వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు వివరించి తెలియజేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండలములోని పిఏసిఎస్ సీఈఓస్,ధాన్యం కొనుగోలు సెంటర్ ఇన్చార్జిలు, జిపిఓలు వ్యవసాయ విస్తరణ అధికారులు, హార్వెస్టర్ యజమానులు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత సమాజం కోసం సంఘటితంగా పోరాడాలిలి

**చట్టాలపై అవగాహన పెంచుకోవాలి –చదువుతోనే అభివృద్ధి సాధ్యంలి**

**సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం –జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి**

**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 27 అక్షరం న్యూస్**
మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా పోరాటం చేయాలని, భవిష్యత్ తరాలకు డ్రగ్స్ మహమ్మారి నుండి విముక్తి కలిగించాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా నశాముక్త్ భారత్ అభియాన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలపై అవగాహన కల్పించేలా ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు డ్రగ్స్ మూలంగా సమాజంలో కోల్పోతున్న జీవితాలకు అద్దం పట్టేవిధంగా వేసిన రంగవల్లులు చూపరులను అలరించాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి (డిఎల్ఎస్ఏ) స్వప్నారాణి హాజరై మాట్లాడారు. చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాలని సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, వారిపై వారు చేసే పనులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించి చెడు వ్యసనాలకు లోను కాకుండా చూడాలన్నారు. పిల్లలతో స్నేహపూర్వకంగా ఉంటూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై సూచనలు చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ మాట్లాడుతూ ఇప్పుడు సెలయిగా నడుస్తుందని ఇంటర్నెట్ తో లాభనష్టాలు, ఫోన్లతో కలిగే మానసిక ఒత్తిడితో కలిగే నష్టాలను వివరించారు. ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, డ్రగ్స్ భూతాన్ని కూకటి వేళ్లతో పెకిలించి భావితరాలకు మాదకద్రవ్యాల రహిత సమాజం కోసం పాటుపడాలన్నారు. అనంతరం డ్రగ్స్ మహమ్మారి నష్టాలపై వేసిన ముగ్గులను పరిశీలించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ స్పెషలిస్ట్ సుచరిత మెప్మా ఇన్చార్జి టిఎంసి స్వప్నతో పాటు మెప్మా మహిళా సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్. మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

**ఫీజు బకాయిలకు సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలి.**

**30వ తారీకు జరగబోయే రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం చేయాలి.**

**ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ డిమాండ్.**

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 27 /అక్షరం న్యూస్ :**
30వ తారీకు జరగబోయే రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం చేయాలని. జిల్లా ఉపాధ్యక్షుడు కొప్పుల రవీందర్ కోరారు. ఇంజనీరింగ్ ప్రొఫెషనల్ డిగ్రీ పీజీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు 30 వ తారీకు ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందులో భాగంగా విద్యా సంస్థలు సహకరించాలని వారు అన్నారు. విద్యార్థులకు బకాయిలు చెల్లించకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, కాలేజీ లల్లా విద్యార్థుల సర్టిఫికెట్లు ఇవ్వటానికి కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వారి యొక్క స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో 1200 కోట్లు ఫీజు రిమెంబర్స్ మెంట్స్ ఇవ్వాలని విద్యార్థి సంఘాలు డిమాండ్. చేయగా 300 కోట్లు దసరాకి ఇస్తామని, మిగిలిన 300 కోట్లు దీపావళి కి ఇస్తామని, మిగిలిన 600 కోట్లు నవంబర్ మొదటివారం ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ ఈరోజు దాకా ఒక్క రూపాయి కూడా కాలేజీ యజమాన్యం ఖాతాలో పడింది లేదు. కావున 30వ తారీకు జరగబోయే ఎస్ఎఫ్ఐ రాష్ట్రవ్యాప్త బందును విజయవంతం చేయాలని కోరుతున్నాము. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ ఫీజు రియంబర్స్ మెంట్స్ స్కాలర్షిప్స్ విడుదల చేయాలని. ఫీజు బకాయిలతో సంబంధం లేకుండా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వాలని. సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఫీజులను డిమాండ్ చేసే విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఇంజనీరింగ్ మరియు ఆల్ ప్రొఫెషనల్ డిగ్రీ విద్యాసంస్థలు యూనివర్సిటీలు రాష్ట్ర బంద్ విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దేవా, సురేష్ కుమార్, అనిల్, కార్తీక్, శివకుమార్, ప్రభాకర్, అంజలి, దీపిక, నందిని తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 31 లోపు యంత్రికరణ కోసం దరఖాస్తు చేసుకోండి

**మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ అక్టోబర్ 27(అక్షరం న్యూస్)**



మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం రైతులు వ్యవసాయ పనిముట్లు కోసం మీ క్లస్టర్ రైతు వేదిక లో దరఖాస్తు చేసుకోగలరు. బ్యాటిరి స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, ట్రాక్టర్ పని ముట్లు, మరియు స్ట్రా బేలర్ కావలిసిన రైతులు మీ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులకు సంప్రదించగలరు. %బాజ ,ాు% రైతులకు మరియు జనరల్ మహిళా రైతులకు 50% సబ్సిడీ మరియు ఇతరులకు 40% సబ్సిడీ ఉంటుంది. అప్లికేషన్ తీసుకోవటం చివరి తేది ఈ నెల 31.10.2025 లోపు దరఖాస్తు చేసుకోవాలి. పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించగలరని

అప్లికేషన్ ఫారం తో పాటు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ ఇతర అవసరమైన పత్రాలు తీసుకుని రాగలరు ఈకార్యక్రమంలో ఎఓ వేణు యాదవ్ ఎఇఓలు తదితరులు పాల్గొన్నారు

# మాదక ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంఘటితంగా ఉండాలి అమరేందర్



**ఓదెల/ పెద్దపల్లి అక్టోబర్ 27 (అక్షరం న్యూస్)**

ఓదెల మండలం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నాషా ముక్త్ భారత్ యాంటీ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీప్రిన్సిపాల్ చకినాల అమరేందర్ మాట్లాడుతూ. మాదక. ద్రవ్యాల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు సంగటితంగా పోరాటం చేయాలని భవిష్యత్ తలరాతలకు డ్రగ్స్ మహమ్మారి నుండి విముక్తి కల్పించాలని అన్నారు మత్తు డ్రగ్స్ పదార్థాలకు అలవాటు పడి తమ జీవితాలను చీకటిమయం చేసుకోవద్దని , మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను కోలిపోవడం జరుగుతుందని యువత భవిష్యత్తులో శోభాయమానంగా ఉండేందుకు ప్రయత్నించాలని వివరించారు. డ్రగ్స్కు దూరంగా ఉండి, ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి కౌన్సిలర్ ఫైండ్ల శంకర్ విద్యార్థులచే యాంటీ డ్రగ్స్ పై ప్రతిజ్ఞ చేయించారు సమాజంలో మత్తు రహిత వాతావరణం కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తకొండ చిలకమ్మకు నివాళులర్పించిన గోపా డివిజన్ అధ్యక్షులు సమ్మి గౌడ్ చిలువేరు



**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం స్టేషన్ మార్కెట్ బజార్ లోని వికాస్ ఫ్యాన్సీ క్లాత్ స్టోర్ యజమాని కొత్తకొండ యాదగిరి,వీరస్వామి, సాగర్,రమేష్,శ్రీనివాస్ ల మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలిసిన వెంటనే వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి చిలకమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు కాంగ్రెస్ మండల నాయకులు సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని కోరుకుంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట శ్రావణ్, అవినాష్,ఆకాష్, విద్యాధర్,కళాధర్, మనోజ్,భాను ప్రకాష్, అమర్ తదితరులు ఉన్నారు.

# పోలీసుల త్యాగం మరువలేనిది

### కాంగ్రెస్ మండల అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -27(అక్షరం న్యూస్ )**







శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చేసిన త్యాగం మరువలేనిదని ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్ల బాల్ రెడ్డి అన్నారు.సోమవారం ముస్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా సైకిల్ ర్యాలీ లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశమంతా ప్రజలు కుటుంబ సభ్యులతో పండుగలు జరుపుకుంటున్న సమయంలోనూ పోలీసులు విధుల్లో నిమగ్నమై ప్రజలను రక్షణ కల్పిస్తారని తెలిపారు. అవసరమైతే విధి నిర్వహణలో ప్రాణాలను సైతం త్యాగం చేస్తారన్నారు. విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు 100 నంబర్ కు ఫోన్ కొట్టగానే వెంటనే స్పందించి ప్రజల కి రక్షణ కల్పించడమే ధ్యేయంగా పనిచేస్తు ఆపదలో ముందుండే వ్యక్తులు మన పోలీస్ అన్నలు అన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ తో ప్రజలతో మమేకమైనా కూడా అదే సందర్భంలో సంఘవిద్రోహ శక్తుల పట్ల ఘాటుగా వ్యవహరిస్తూ ప్రజలకు మంచి చేయడం లో ముందుంటున్నారు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జల రాజు మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ గౌడ్ జిల్లా నాయకులు మండల నాయకులు సీనియర్ నాయకులు వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారుబి

# భూగర్భ గనులు ఓసీపీల బొగ్గు పొరలపై అవగాహన సదస్సు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**






భూగర్భ గనులు , ఉపరితల గనుల బొగ్గు పొరల వాలు స్థిరత్వంపై అవగాహన కల్పించేందుకు ఆర్జీ-1 జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో పరిశోధన మరియు అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పరిశోధన మరియు అభివృద్ధి విభాగం ప్రధాన నిర్వాహక అధికారి ఎం. కనకయ్య అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ డైరెక్టర్ (పి.పీ) కె. వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆయనకు పూల బొకేతో స్వాగతం పలికారు.సమావేశంలో నిపుణులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా భూగర్భ మరియు ఉపరితల గనుల్లో వాలు స్థిరత్వం, నేల పొరల నియంత్రణ అంశాలపై వివరించారు. భద్రతా కారకాలు, కోత బలం, ఘర్షణ, సంయోగం వంటి అంశాలను పరిగణలోకి తీసుకొని వాలు స్థిరత్వ విశ్లేషణ పద్ధతులపై చర్చించారు.సురక్షితమైన గనుల నిర్వహణ కోసం శాస్త్రీయ విశ్లేషణా విధానాలు, వినూత్న పరిష్కారాలు అవసరమని నిపుణులు సూచించారు. ఉపరితల గనుల్లో ఓవర్బర్డెన్ డంప్ల క్రింద ఉన్న పిల్లర్ల స్థిరత్వంపై కూడా సమీక్షా సమావేశం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 ప్రాంత ప్రధాన అధికారి డి. లలిత్ కుమార్, పరిశోధన విభాగం ప్రధాన నిర్వాహక అధికారి ఎం. కనకయ్యతో పాటు అన్ని ప్రాంతాల జనరల్ మేనేజర్లు, ఏజెంట్లు, రక్షణ అధికారులు, భూగర్భ శాస్త్రవేత్తలు, మేనేజర్లు పాల్గొన్నారు. అదనంగా పరిశోధన విభాగం ఉప ప్రధాన నిర్వాహక అధికారి ఎ.ఎల్.ఎస్.వి. సునీల్ వర్మ, ఆర్జీ ప్రాంత అదనపు మేనేజర్ కట్టా శ్రీధర్, బీపీఏ ప్రాంత అదనపు మేనేజర్ కె. అమరనాథ్, అదనపు మేనేజర్ రమేష్ దుంద్రా

# ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ నిర్వహించాలి

**తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ డిమాండ్**

**సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదేళ్ల కంటే ఎక్కువ సర్వీసున్న ఉపాధ్యాయులు ఈ రెండేళ్లలో టెట్ పాస్ కావాలి**

**టెట్ పేపర్ 1 రాయడానికి డి.ఈడి అర్హత ఉండాలి**

**కానీ 2009 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయుల్లో బీఈడీ వారి సంఖ్య అధికం**

**ఉద్యోగ భద్రత లేదని ఆందోళన చెందుతున్న ఉపాధ్యాయులు**

**మహబూబాబాద్ /కేసముద్రం /అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :-**



2017లో పార్లమెంటు చేసిన చట్టంననుసరించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఐదు సంవత్సరాల కంటే ఎక్కువ సర్వీసున్న ఉపాధ్యాయులు ఖచ్చితంగా ఈ రెండేళ్లలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష( టెట్ ) లో ఉత్తీర్ణులు కావాల్సిందేనని ఇచ్చిన తీర్పు తో ఉపాధ్యాయులందరూ ఆందోళన చెందుతున్నారని కావున తక్షణమే వారికి ప్రత్యేక టెట్ నిర్వహించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రత్యేక టెట్ నిర్వహించాలని అధ్యక్షులు గుండు సురేందర్ నేతృత్వంలో కేసముద్రం విలేజ్ ప్రాథమిక పాఠశాలలో,ప్రధాన కార్యదర్శి నరసింహారాజు నేతృత్వంలో అర్పణపల్లి పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గుండు సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యాశాఖలో టెట్ ప్రవేశపెట్టే వరకు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా నియామకమైన వారిలో బీఈడీ చేసిన వాళ్ళు చాలామంది ఉన్నారనీ, ఇప్పుడున్న టెట్ నిబంధనల ప్రకారం బీఈడీ వాళ్లకి టెట్ పేపర్ 1 రాసే అవకాశం లేదనీ అయన వివరించారు. టెట్ పేపర్1 పాస్ కావాలంటే డి ఈ డి అర్హత ఉండాలని,ఇది లేనివారికి కనీసం టెట్ అప్లై చేయడానికి కూడా అవకాశం లేదని ఇలాంటి సందర్భంలో వారు టెట్ 1 ఎలా పాస్ కావాలో తెలియక ఆ ఉపాధ్యాయులంతా తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు.అంతేకాదు టెట్ నుండి మినహాయింపును కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఉపాధ్యాయులకు విద్యా హక్కు చట్టం లోని 23(2) నిబంధన వలన చుక్కెదురైందని, దీనిని పార్లమెంట్ ఉభయసభలు సవరిస్తూ ఆమోదించి చట్టం చేస్తే ఈ సమస్య పరిష్కరించబడుతుందని ఆయన సూచించారు. లేదా ప్రభుత్వమే వీరి కోసం ప్రత్యేక టెట్ నిర్వహించడం ద్వారా సమస్య పరిష్కరించబడుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ కార్యదర్శి ఊటుకూరి ప్రణయ్ కుమార్, అప్పాల నాగరాజు, ఉపాధ్యాయులు భూక్య శ్రీనివాస్, నరసింహస్వామి, ఏ. శ్రీదేవి పాల్గొన్నారు.

# ప్రైవేట్ హాస్టళ్లలో భద్రత కట్టుదిట్టం చేయాలి

**- ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ల వద్ద సీసీటీవీ కెమెరా ఉండాలి..**

**- ఎల్ఎండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సదన్ కుమార్**




**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 27 (అక్షరం న్యూస్)**

తిమ్మాపూర్ మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మండలంలోని విద్యార్థుల ప్రైవేట్ వసతి గృహాల యజమానులతో పోలీసులు సోమవారం సమావేశం నిర్వహించారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులెవరైనా గంజాయి సేవిస్తున్నట్లు అనుమానం కలిగితే సమాచారం అందించాలని, రాత్రి 10గంటల తర్వాత ఎవరిని అనవసరంగా బయటకు పంపకుండా రిజిస్టర్ మెయింటైన్ చేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఒక్కో వసతి గృహానికి కనీసం ఐదు నిఘా నేత్రాలు ఉండాలని సూచించగా నిర్వాహకులు వాటి ఏర్పాటుకు సిఐకి హామీ ఇచ్చారు. ఎస్సై కదిరె శ్రీకాంత్ గౌడ్, పోలీస్ సిబ్బంది,అన్ని వసతి గృహాల యజమానులు సమావేశంలో పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**.. అదనపు కలెక్టర్ డి.వేణు**

**ప్రజావాణి దరఖాస్తులను స్వీకరించిన అదనపు కలెక్టర్**



**పెద్దపల్లి ప్రతినిధి, అక్టోబర్ 2 7**

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన దార సతీష్ గ్రామంలోని సర్వే నెంబర్ 563 లో గల 16 గుంటల ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని వీటిని తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పాలకుర్తి మండలం కుక్కల గూడూరు గ్రామానికి చెందిన మంథని లక్ష్మి అలియాస్ సంధ్య లొంగిపోయిన నక్సలైట్ పునరావాసం క్రింద జీవనోపాధి కోసం కుక్కల గూడూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 309 లో 5 ఎకరాల భూమి కేటాయించి పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.రామగుండం మండలం వీర్లపల్లి గ్రామానికి చెందిన భోజరాజు తన బాగోగులు పట్టించుకోకుండా ఇంటిలో నుండి గెంటేసిన తన కుమారుడు శ్రీధర్ పై తల్లిదండ్రులు వృద్ధులు పోషణ సంక్షేమ చట్టం కింద చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ చట్ట ప్రకారం చర్యలు చేపట్టాలని అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కమాన్ వాడ వాస్తవ్యులు వేణు మాధవ్ కమర్షియల్ ఏరియా లోని వెనకాల స్థలం చిత్తడిగా ఉందని, అందులో నుండి పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని, అక్కడ చిత్తడి లేకుండా శుభ్రం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు

# బీసీల రాజ్యాధికారం రిజర్వేషన్లే లక్ష్యం

**పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష**

**పెద్దపల్లి బీసీ జేఏసీ చైర్మన్గా దాసరి ఉష బాధ్యతలు**



**పెద్దపల్లి టౌన్ అక్టోబర్ 27 అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం, రిజర్వేషన్ల సాధన లక్ష్యంగా పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆవిర్భవించింది. రాష్ట్ర బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ప్రముఖ బీసీ నాయకురాలు దాసరి ఉష జిల్లా చైర్మన్గా బాధ్యతలు స్వీకరించారు. జిల్లాలోని బీసీ కుల సంఘాలు, మైనారిటీ సంఘాల మద్దతుతో సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్కే గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఈ జేఏసీ, బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బలంగా డిమాండ్ చేసింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష మాట్లాడుతూ అసెంబ్లీలో చేసిన 42 శాతం రిజర్వేషన్ల తీర్మానం 50శాతం పరిమితి కారణంగా హైకోర్టులో స్టేకు గురైందని తెలిపారు. రిజర్వేషన్లు రాజకీయ పార్టీలు ఇచ్చే భిక్ష కావని, బీసీల జనాభా, ఓట్ల బలం ఆధారంగా చట్టంలో మార్పు చేసి, రాజ్యాంగబద్ధంగానే తమ వాటాను కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.గతంలో బంద్కు లభించిన మద్దతును ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఈ ఉద్యమానికి ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు,అగ్రవర్ణాల్లోని పేదల మద్దతు కూడా కావాలని కోరారు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో లక్ష్యం నెరవేరేవరకు పోరాటం కొనసాగిస్తానని స్పష్టం చేశారు. త్వరలో జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పిస్తామని, ఈ ఉద్యమాన్ని అంతర్జాతీయ స్థాయిలోనూ తీసుకెళ్తామని దాసరి ఉష ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు, గౌడ, యాదవ, ముదిరాజ్, పద్మశాలి, రజక, మంగలి, కుర్మ, వడ్డెర, పూసాల, గాండ్ల తిలకల సంఘం, పెరక, గంగిరెద్దుల వంటి పలు బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొని ఉషకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు

# మిల్లర్లు రైతులను ఇబ్బందులకు గురి చెస్తే సహించేది లేదు



## జమ్మికుంట సింగిల్ విండో చైర్మన్. పొనగంటి సంపత్

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 27/అక్షరం న్యూస్:**
జమ్మికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో జమ్మికుంట పాత వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ ప్రారంభించారు. ఈ సంధ్భంగా చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టకుండా ధాన్యాన్ని దింపుకోవాలని కోరారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు, మట్టి లేకుండా ఉండే విధంగా చూడాలన్నారు. తూకం వేసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయగానే 24గంటల్లో రైతు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. ఎ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369 ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరు స్వప్న, మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు, మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, ఎరబెల్లి రాజేశ్వర్ రావు, మార్కెట్ డైరెక్టర్, మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, మార్కెట్ కార్యదర్శి ఆర్ మల్లేశం, సీఈఓ రవీందర్, ఏఓ ఖాదర్ హుస్సేన్, రైతులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్



## -మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్

**చొప్పదండి /కరీంనగర్,అక్టోబర్ 26 (అక్షరం న్యూస్)**
మండలంలోని భూపాలపట్నం, వెదురుగట్ట, రాగంపేట, రేవెల్లి, కుర్మపల్లె గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ ప్రారంభించారు. రైతులు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ పత్తి రైతుల రాష్ట్ర కో కన్వీనర్గా చెల్పూరి రాము ఎన్నిక

**కరీంనగర్/జమ్మికుంట/అక్టోబర్ 27/అక్షరం న్యూస్ :**



జనగామ జిల్లాలో సెప్టెంబర్ 26 తేదీన జరిగిన పత్తి రైతుల రాష్ట్ర సదస్సులో రాష్ట్ర కో కన్వీనర్ గా కరీంనగర్ జిల్లాకు చెందిన చెల్పూరి రాము. ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సదస్సులో ఆల్ ఇండియా కిసాన్ సభ కేంద్ర కమిటీ సభ్యులు జూలకంటి రంగారెడ్డి రాష్ట్ర సదస్సు నిర్వహించారు.. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ శోభన్ పాల్గొని ప్రసంగించారు. సోమవారం రోజున జమ్మికుంటలో రాము మాట్లాడుతూ, నా పైన నమ్మకం పెట్టుకొని నన్ను పత్తి రైతుల రాష్ట్ర కోకన్వీనర్ గా రెండోసారి ఎన్నుకున్నందుకు జూలకంటి రంగారెడ్డి కి, మూడు శోభన్ కి వివిధ జిల్లాల పత్తి రైతులకు ప్రతినిధులకు ప్రత్యేక విప్లవ వందనాలు తెలియజేశారు.
రాష్ట్ర కమిటీ డిమాండ్స్:సిసిఐ ద్వారా పత్తికొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి. కాపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలి
రైతులు పండించిన పత్తి పంటను ఎక్కడైన స్వేచ్ఛగా విక్రయించే అవకాశం కల్పించాలి.
రైతులు పండించిన పత్తి మ్యాశ్చర్ తేమ తో సంబంధం లేకుండా సిసిఐ కొనుగోలు చేయాలి
పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుంకాన్ని కొనసాగించాలి.లి లిక్వింటాల్ పత్తికి రూ.10,075 ధర నిర్ణయించాలి.పత్తి కొనుగోలు బాధ్యత నుండి తప్పుకోవడానికే ధరల వ్యత్యాస పథకం.
పత్తి క్వింటాల్కు రూ. 475, బోనస్ చెల్లించాలి.ఉద్యమ కార్యాచరణ 1.రాష్ట్రవ్యాప్తంగా వర్షాలతో తడిసి ముద్దయిన పత్తి పంటలు - నష్టపరిహారం ఇవ్వాలని పంటల సందర్శన యాత్రలు
2.రాష్ట్రవ్యాప్తంగా సిసిఐ రీజినల్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు నవంబర్ 10 న వరంగల్, నవంబర్ 17న ఆదిలాబాద్ , మహబూబ్ నగర్
3. నవంబర్ 10 నుండి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కపాస్ కిసాన్ యాప్ అమలు వెనక్కి తీసుకోవాలని, యాప్ తో నిమిత్తం లేకుండా సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని, రైతుల పత్తిని తేమ క్వాలిటీ పేరుతో రిజెక్ట్ చేయకుండా కొనుగోలు చేయాలని సందర్శనలు
కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను సీసీఐని నీరుగారిచే ప్రయత్నాలను రైతాంగంలో ఎండగట్టి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.



## మృతిని కుటుంబానికి పరామర్శించిన దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు

**కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 27/అక్షరం న్యూస్:**
గత కొద్దిరోజుల క్రితం మర్రివానిపల్లి గ్రామంలో జిల్లెల్ల మల్లారెడ్డి అనారోగ్యం తో చనిపోగా సోమవారం రోజున శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు పరామర్శించి మల్లారెడ్డి కుటుంబాన్ని వారి కొడుకు జలెందరుకు ప్రగాఢ సానుభూతి నీ తెలియజేశారు. మనోధైర్య%శీ% కల్పించారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంజీవరెడ్డి ధర్మకర్త పరమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్, మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డి , గోపాల్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు వీరారెడ్డి, రాజీ రెడ్డి,భూంరెడ్డి మైనారిటీ నాయకులు పాషా తదితరులు పాల్గొన్నారు.

# ఐకేపీ వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం

# ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్

**చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 27 (అక్షరం న్యూస్)**
సోమవారం రోజున చొప్పదండి మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్ గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ కనీస మద్దతు ధర క్వి%శీ%టాలుకు గ్రేడ్ 'ఎ' రకం రూ. 238, సాధారణ రకం రూపాయలు 2369, సన్న రకం వరి దాన్యంకు రూ?? 500 బోనస్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. మండలంలోని ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కోనేరుపల్లి,కాట్నపల్లి, గుమ్లాపూర్,సాంబయ్య పల్లి , దేశాయి పేట్, మంగళపల్లి, మరియు చిట్యాలపల్లి లలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు.కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవములో ఎంపీడీఓ వేణుగోపాల్ రావు,ఏపీఎం మట్టెల సంపత్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, ఆర్ ఐ త్రిపాల్ సింగ్,వివిధ గ్రామాల మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ లు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, జీపీవో లు సీసీలు, గ్రామ సంఘం పాలకవర్గం, విఓఎలు కొనుగోలు కమిటీ మెంబర్లు, వివిధ గ్రామాల రైతులు, హమాలీలు హాజరు అయినారు.

# కవిత సమక్షంలో జాగృతిలో చేరిక



**కరీంనగర్, తిమ్మాపూర్ అక్టోబర్ 27 (అక్షరం న్యూస్)**
కరీంనగర్ జిల్లా నుంచి పలువురు ఎమ్మెల్సీ కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు.తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తాజా మాజీ ఉపసర్పంచ్ బుడిగే పర్శరాములు గౌడ్ బిఆర్ఎస్ ను వీడి తెలంగాణ జాగృతి పార్టీలో చేరారు.కరీంనగర్ జిల్లా జాగృతి కన్వినర్ గుంజపడుగు హరిప్రసాద్ ఆద్వర్యంలో హైదరాబాద్ లోని బంజారాహిల్స్ జాగృతి కార్యాలయంలో..అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆయనకు కండువా కప్పి జాగృతిలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జాగృతి కన్వీనర్ గుంజిపడుగు హరిప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సైకిల్ ర్యాలీ




**హుస్నాబాద్/సిద్దిపేట అక్టోబర్ 27(అక్షరం న్యూస్)**
పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి సైకిల్ ర్యాలీని హుస్నాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా హుస్నాబాద్ ఏసిపి సదానందం మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సైకిల్ ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సైకిల్ ర్యాలీ ముఖ్య ఉద్దేశం పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలను ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో,పోలీసు అమరవీరులను అనునిత్యం స్మరించుకుంటూ, నిరంతరం ప్రజలలో చిరస్మరణీయంగా ఉండటానికి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల సత్సంబంధాలను మెరుగుపరుచుకోవడానికి బాగా ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, విద్యార్థిని విద్యార్థులు, మరియు సైకిల్ రేసులో పాల్గొనే యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టును ఎలా నిర్మాణం చేద్దాం



**ఓదెల పెద్దపల్లి అక్టోబర్ 27 (అక్షరం న్యూస్)**
ఓదెల మండల కేంద్రంలో ఓదెల నుండి కనగర్తి కి వెళ్లే ప్రధాన రహదారి ఒర్రగడ్డ సమీపంలో వర్ధకాలువ పై కల్వర్టు ఆదివారం అకస్మాత్తుగా నడి సెంటర్లో కూలడంతో ప్రయాణికులు వాహనదారులు భయాందోళనకు గురైన విషయం తెలిసిందే నిన్న అక్షరం పత్రికల్లో ప్రచురించిన కథనానికి స్పందించిన నాయకులు సోమవారం సంఘటన స్థలానికి చేరుకొని కూలిన కల్వర్టును పరిశీలించారు దీన్ని ఏ విధంగా నిర్మాణం చేయాలనే దానిపై సమాలోచనచేసి దీనిపై సమగ్రమైనటువంటి మెజర్మెంట్ తీసుకొని సంబంధిత అధికారులకు పంపించినట్టు తెలిపారు అదేవిధంగా దీనిపై నూతన కల్వర్టు నిర్మాణం చేయడం కోసం స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు దృష్టికి తీసుకువెళ్లేందుకు పలువురు ఎమ్మెల్యే దగ్గరికి వెళ్లారని పలువురు చెబుతున్నారు ఎమ్మెల్యే సహకారంతో నూతన కల్వర్టు నిర్మాణం త్వరగా చేసి ప్రయాణికులకు వాహనదారులకు దారి సుగుమం చేస్తామని పలువురు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ ఎంపీటీసీలు బోడ కుంటి చిన్నస్వామి శంకర్ తోపాటు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని భారీ ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు. హుజురాబాద్ ఏసిపి మాధవి

**కరీంనగర్/హుజురాబాద్ /అక్టోబర్ 27/అక్షరం న్యూస్:**



పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో హుజరాబాద్ సబ్ డివిజన్ కి సంబంధించిన ఓపెన్ హౌస్ కార్యక్రమం హుజురాబాద్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ మాధవి హాజరయ్యారు. విద్యార్థులకు పోలీసులు ఉపయోగించే వివిధ పరికరాల గురించి అవగాహన నిర్వహించారు. అనంతరం ఏసిపి మాధవి మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ రకాల క్రైమ్ లకు సంబంధించిన అవగాహన ఏర్పాటు చేశామని అన్నారు. సైబర్ నేరాలకు సంబంధించిన అవగాహనను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. అలాగే పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 6 గంటలకు సైకిల్ ర్యాలీ కార్యక్రమం ఉంటుందని, హుజురాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి రాజ పల్లి మీదుగా హుజురాబాద్ చౌరస్తా వరకు ఉంటుందన్నారు. అలాగే ఈనెల 30న హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని, హుజురాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ సిపి గౌస్ ఆలం పాల్గొననున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, రూరల్ సీఐ పులి వెంకట్ గౌడ్, జమ్మికుంట సిఐ రామకృష్ణ, రూరల్ సీఐ, లక్ష్మీనారాయణ, హుజురాబాద్ ఎస్సైలు యూనస్ అహ్మద్ అలీ, రాధాకృష్ణ, సైదాపూర్ ఎస్సై తిరుపతి, పోలీసు సిబ్బంది తో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# వెల్లుల్లి రెబ్బలను నేరుగా తినలేకపోతున్నారా..?

**• అయితే ఇలా తినండి.. అనేక లాభాలు కలుగుతాయి..!**

వెల్లుల్లిని మనం నిత్యం వంటల్లో వేస్తూనే ఉంటాం. వెల్లుల్లిని వేయడం వల్ల వంటలకు చక్కని రుచి, వాసన వస్తాయి. మసాలా లేదా నాన్ వెజ్ వంటకాల్లో, ఇతర కూరల్లోనూ వెల్లుల్లిని ఎక్కువగా వాడుతారు. అయితే ఆయుర్వేద ప్రకారం వెల్లుల్లి ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఇది మనకు అనేక ప్రయోజనాలను అందిస్తుంది. వెల్లుల్లిని నేరుగా అలాగే పచ్చిగా తింటే అనేక లాభాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని నేరుగా తినలేరు. కానీ వెల్లుల్లి రెబ్బలను పెనంపై కాస్త వేయిస్తే ఎంతో రుచిగా ఉండడమే కాదు, వాటిని చాలా సులభంగా తినవచ్చు. వెల్లుల్లి రెబ్బలను వేయించి తింటున్నా కూడా ఎన్నో లాభాలు కలుగుతాయి. రోజూ 2 నుంచి 4 వెల్లుల్లి రెబ్బలను పెనంపై కాస్త వేయించి ఉదయం పరగడుపునే తింటుండాలి. దీని వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. పలు వ్యాధులను సైతం నయం చేసుకోవచ్చు.



### కొలెస్ట్రాల్ ఉన్నవారికి..

వెల్లుల్లి రెబ్బలను వేయించి తినడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి వెల్లుల్లి రెబ్బలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ తగ్గి మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. అధిక కొలెస్ట్రాల్ సమస్య ఉన్నవారికి వెల్లుల్లి రెబ్బలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే వీటిని రోజూ ఉదయం పరగడుపునే వేయించి తినడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీని వల్ల సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు, ముక్కు దిబ్బడ, ఫ్లూ వంటి సమస్యలను తగ్గించుకోవచ్చు. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది సహజసిద్ధమైన యాంటీ బయోటిక్ పదార్థంగా పనిచేస్తుంది. అందువల్ల వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. వ్యాధుల నుంచి బయట పడవచ్చు. శరీరంలోని అనేక రకాల బ్యాక్టీరియా, వైరస్ లు నశిస్తాయి. ఆరోగ్యంగా ఉంటాము.


### లివర్ ఆరోగ్యానికి..

వెల్లుల్లి రెబ్బల్లో సల్ఫర్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి లివర్ ఆరోగ్యాన్ని మెరుగు పరుస్తాయి. లివర్ లోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లేలా చేస్తాయి. దీని వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. అలాగే శరీరంలోని టాక్సిన్లు సైతం బయటకు వెళ్లిపోతాయి. వెల్లుల్లి రెబ్బలను తింటుంటే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థలో ఉండే పురుగులు, క్రిములు నశిస్తాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా కూడా పనిచేస్తాయి. అందువల్ల వెల్లుల్లి రెబ్బలను వేయించి తింటుంటే ఆక్సీకరణ ఒత్తిడి, వాపులు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది.

### జాగ్రత్తలు తప్పనిసరి..

వెల్లుల్లిని వేయించడం వల్ల కాస్త ఘాటుదనం తగ్గుతుంది. దీని వల్ల వాటిని సులభంగా తినవచ్చు. కానీ వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సమ్మేళనం శాతం తగ్గుతుంది. కనుక పచ్చి వెల్లుల్లి రెబ్బలను అయితే రెండు తింటే చాలు. అదే వేయించిన వెల్లుల్లి రెబ్బలను అయితే నాలుగు తినాల్సి ఉంటుంది. దీని వల్ల పోషకాలను కోల్పోకుండా చూసుకోవచ్చు. వెల్లుల్లి రెబ్బలను వేయించినా కూడా నేరుగా తినలేని వారు వాటిని ఉదయం తినే బ్రేక్ ఫాస్ట్‌లో కలిపి తినవచ్చు. వెల్లుల్లి రెబ్బలను పరగడుపునే తింటే కొందరికి గ్యాస్, కడుపులో మంట వచ్చే అవకాశాలు ఉంటాయి. కొందరికి వేడి చేస్తుంది. కనుక అలాంటి వారు వెల్లుల్లి రెబ్బలను తినకూడదు. ఇలా జాగ్రత్తలను పాటిస్తూ వెల్లుల్లి రెబ్బలను తింటుంటే అనేక లాభాలను పొందవచ్చు.

# ఉదయం పూట చాలా మంది చేసే తప్పులు ఇవే..



**• వీటి వల్ల బరువు తగ్గాలనుకునే లక్ష్యం నెరవేరదు..!**

అధిక బరువు తగ్గడం అన్నది ప్రస్తుతం ఎంత కష్టంగా మారిందో అందరికీ తెలిసిందే. ఒకప్పుడు ప్రజలు రోజూ శారీరక శ్రమ చేసేవారు. కనుక వారు చాలా దృఢంగా ఉండేవారు. అధిక బరువు పెరిగేవారు కాదు. వయస్సు మీద పడినప్పటికీ ఎలాంటి వ్యాధులు రాకుండా ఉండేవారు. కానీ ప్రస్తుతం అలా కాదు. చిన్నారులు సైతం ఊబకాయంతో బాధపడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. అయితే అధికంగా బరువు ఉన్నవారు దాన్ని తగ్గించుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. డైట్‌ను పాటించడం, వ్యాయామం చేయడం వంటివి అనుసరిస్తారు. కానీ అనుకున్న రీతిలో బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. అయితే చాలా మంది ఉదయం పలు రకాల తప్పులు చేస్తుంటారు. దీని వల్ల కూడా బరువు పెరుగుతారు. ఆయా తప్పులు ఏమిటో తెలుసుకుని జాగ్రత్త పడితే అధిక బరువును సులభంగా తగ్గించుకునేందుకు అవకాశాలు ఉంటాయి.

### టీ, కాఫీ..

చాలా మంది ఉదయం నిద్ర లేచిన వెంటనే పరగడుపునే టీ, కాఫీలను సేవిస్తారు. అలా తాగనిదే వారికి రోజు ప్రారంభం కాదు. అయితే వాస్తవానికి బరువు పెరిగేందుకు ఇది ప్రధాన కారణంగా చెప్పవచ్చు. బరువు తగ్గాలనే ప్రణాళికలో ఉన్నవారు అయినా సరే ఉదయం పరగడుపునే టీ, కాఫీలను తాగడం వల్ల బరువు తగ్గలేకపోతుంటారు. టీ, కాఫీలలో ఉండే చక్కెర కారణంగా బరువు పెరుగుతారు. కనుక బరువు తగ్గాలనుకునే లక్ష్యాన్ని చేరుకోలేకపోతారు. కనుక ఉదయం పరగడుపున ఆ పానీయాలను తాగకూడదు. వాటికి బదులుగా గోరు వెచ్చని నీళ్లను తాగితే ఫలితం ఉంటుంది. ఉదయం పరగడుపునే గోరు వెచ్చని నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే శరీరంలోని వ్యర్థాలు సులభంగా బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. గోరు వెచ్చని నీటిలో కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే ఇంకా మేలు చేస్తాయి. దీని వల్ల బరువు త్వరగా తగ్గేందుకు అవకాశాలు ఉంటాయి.

### పండ్ల రసాలు..

చాలా మంది ఉదయం బ్రేక్‌ఫాస్ట్ చేసిన తరువాత చక్కెర అధికంగా ఉండే పండ్ల రసాలను తాగుతారు. లేదా టీ, కాఫీలలోనూ చక్కెర అధికంగా కలిపి తాగుతారు. ఇలా చేయడం వల్ల కూడా బరువు తగ్గాలనుకునే లక్ష్యం నెరవేరదు. పైగా బరువు పెరుగుతారు. టీ, కాఫీలను చక్కెర కలపకుండా తాగాలి. బ్లాక్ టీ లేదా బ్లాక్ కాఫీ అయితే ఇంకా మేలు జరుగుతుంది. అలాగే పండ్ల రసాలు కూడా ఇంట్లో తయారు చేసుకున్నవి తాగాలి. బయట చక్కెర వేసి తయారు చేసినవి తాగకూడదు. వీటి వల్ల బరువు పెరుగుతారు. అలాగే ప్యాక్ చేయబడిన పండ్ల రసాలను సైతం ఉదయం తాగకూడదు. వీటిల్లోనూ చక్కెర అధికంగా ఉంటుంది. ఇది మన శరీరానికి హాని చేస్తుంది. బరువు పెరిగేలా చేస్తుంది. అలాగే అధిక బరువు వేగంగా తగ్గాలని చెప్పి కొందరు ఉదయం బ్రేక్‌ఫాస్ట్ మానేస్తారు. నేరుగా మధ్యాహ్నం లంచ్ తింటారు. కానీ ఇది ఆరోగ్యానికి అసలు మంచిది కాదు. అలా చేయడం వల్ల రోజులో ఇతర సమయాల్లో జంక్ ఫుడ్‌ను అధికంగా తింటారని, దీంతో అధికంగా బరువు పెరుగుతారని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. కనుక ఉదయం తప్పనిసరిగా బ్రేక్‌ఫాస్ట్ చేయాల్సి ఉంటుంది. మానేయకూడదు.

### జంక్ ఫుడ్..

చాలా మంది బరువు తగ్గాలనుకునే ప్రణాళికలో ఉన్నప్పటికీ ఉదయం జంక్ ఫుడ్‌ను తింటారు. నూనె పదార్థాలను తరచూ తింటుంటారు. వీటి వల్ల శరీరంలో కొవ్వు అధికంగా చేరుతుంది. దీంతో బరువు పెరుగుతారు తప్ప తగ్గరు. దీని వల్ల బరువు తగ్గాలనుకునే లక్ష్యం నెరవేరదు. కనుక ఉదయం తేలిగ్గా జీర్ణమయ్యే ఆహారాలు, శక్తినిచ్చే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ఉదయం కోడిగుడ్లు, ఓట్స్, తృణ ధాన్యాలను తింటుంటే మేలు జరుగుతుంది. ఇవి శక్తిని, పోషకాలను అందిస్తాయి. రోజంతా ఉత్సాహంగా ఉండేలా చేస్తాయి. దీంతో చురుగ్గా ఉంటారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. అలాగే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. ఆహారం తక్కువగా తింటారు. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది. ఇక కొందరు ఉదయం నిద్ర లేచిన తరువాత కూడా చాలా సేపు బెడ్ మీద అలాగే పడుకుని ఉంటారు. ఫోన్ ఆపరేట్ చేస్తుంటారు. ఇది చాలా అనారోగ్యకరమైన చర్య. బరువు తగ్గాలనుకునే వారు ఉదయం చేసే పొరపాట్లలో ఇది కూడా ఒకటి. ఉదయం నిద్ర లేచిన వెంటనే బెడ్ మీద నుంచి దిగి కాలకృత్యాలను మొదలు పెట్టాలి. యాక్టివ్‌గా ఉండేందుకు ప్రయత్నం చేయాలి. ఇలా చేస్తే బరువు త్వరగా తగ్గడమే కాదు, ఆరోగ్యంగా కూడా ఉంటారు. ఇలా ఉదయం ఆయా తప్పులను చేయకుండా ఉంటే బరువు తగ్గాలనుకునే లక్ష్యం చాలా త్వరగా నెరవేరుతుంది.

# గర్భిణీల్లో విటమిన్ డి లోపం ఉంటే.. పుట్టబోయే పిల్లల్లో ఎలాంటి వ్యాధులు వస్తాయంటే..?



గర్భం ధరించిన మహిళలు తినే ఆహారం విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలన్న విషయం అందరికీ తెలిసిందే. అన్ని పోషకాలు ఉండే ఆహారాలను వారు రోజూ తీసుకుంటేనే గర్భస్థ శిశువు ఆరోగ్యంగా ఉంటుంది. పుట్టుకతో ఎలాంటి లోపాలు, వ్యాధులు రాకుండా ఉంటాయి. అయితే ప్రస్తుతం చాలా మంది గర్భిణీలు తమకు తెలియకుండానే పోషకాహార లోపంతో బాధపడుతున్నారని సర్వేలు చెబుతున్నాయి. స్త్రీలు సాధారణ సమయంలో కన్నా గర్భం దాల్చినప్పుడు రోజూ కాస్త ఎక్కువ ఆహారాన్ని తినాల్సి ఉంటుంది. అలాగే నీళ్లను కూడా కాస్త ఎక్కువగానే తాగాలి. దీని వల్ల శిశువుకు అన్ని పోషకాలు అంది ఆరోగ్యంగా జన్మించేందుకు అవకాశాలు ఉంటాయి. ఇక గర్భిణీలు అన్ని పోషకాలు ఉండే ఆహారాలను రోజూ తీసుకున్నట్లే విటమిన్ డి ఉండే ఆహారాలను కూడా రోజూ తీసుకోవాల్సి ఉంటుంది. చాలా మంది గర్భిణీలు విటమిన్ డి ఆహారాన్ని సరిగ్గా తినడం లేదు. దీని కారణంగా శిశువులకు అనేక వ్యాధులు, అనారోగ్య సమస్యలు వస్తున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

### అధిక బరువు సమస్య..

గర్భిణీలు సరైన పౌష్టికాహారం తినకపోతే దాని ప్రభావం పుట్టబోయే బిడ్డపై పడుతుంది. గర్భిణీలు చాలా మందిలో విటమిన్ డి లోపం సమస్య ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. దీని వల్ల పిల్లలు పుట్టిన తరువాత అనేక సమస్యలు వస్తున్నాయని అంటున్నారు. గర్భిణీల్లో విటమిన్ డి లోపం ఉండడం వల్ల శిశువులు మరీ అధిక బరువుతో జన్మిస్తున్నారని, వారు స్థూలకాయం బారిన పడుతున్నారని నిపుణులు చెబుతున్నారు. అలాగే అలాంటి చిన్నారులకు 6 ఏళ్ల వయస్సు వచ్చిన తరువాత నడుం చుట్టు కొలత విపరీతంగా పెరిగి ఊబకాయులుగా మారుతున్నారని హెచ్చరిస్తున్నారు. గర్భిణీల్లో విటమిన్ డి లోపం ఉంటే దాని ప్రభావం పుట్టబోయే శిశువుపై తీవ్రంగా పడుతుందని అంటున్నారు. అలాంటి చిన్నారుల్లో అనేక సమస్యలు వస్తున్నాయని చెబుతున్నారు.

### గుండె జబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశం..

విటమిన్ డి లోపం గర్భిణీల్లో ఉంటే పుట్టబోయే శిశువులకు గుండె జబ్బులు, మల్టిపుల్ స్లెరోసిస్ వంటి సమస్యలు వస్తున్నాయని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. అలాగే అలాంటి చిన్నారుల్లో క్యాన్సర్, టైప్ 1 డయాబెటిస్ వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం చాలా మంది మహిళల్లో విటమిన్ డి లోపం ఉంటోంది. వారు గర్భం దాల్చిన తరువాత కూడా ఆ లోపం అలాగే కొనసాగుతుందని, అది తెలియకపోవడం వల్ల చాలా మంది సమస్యలను ఎదుర్కొంటున్నారని అంటున్నారు. విటమిన్ డి లోపం మహిళల్లో ఉంటే వెంటనే డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాలని అంటున్నారు. అయితే విటమిన్ డి లోపం ఉన్నవారు ఆ విటమిన్‌ను చాలా సులభంగా పొందవచ్చు. రోజూ కాసేపు సూర్య రశ్మి తగిలేలా ఉదయం పూట ఎండలో నిలుచుంటే చాలు, విటమిన్ డిని శరీరం దానంతట అదే తయారు చేసుకుంటుంది. అలాగే కోడిగుడ్లు, చేపలు, పాలు, చీజ్, పెరుగు వంటి ఆహారాలను తీసుకుంటున్నా కూడా విటమిన్ డి లభిస్తుంది.

# పసుపును ఈ విధంగా తీసుకోండి.. శరీరంలోని కొవ్వు మొత్తం కరిగి బరువు తగ్గుతారు..



పసుపును మనం రోజూ వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. దీన్ని రోజూ కూరల్లో వేస్తుంటారు. పసుపు వల్ల కూరలకు చక్కని రంగు, రుచి వస్తాయి. పసుపులో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. అందుకనే పసుపును అనేక విధాలుగా కూడా ఉపయోగిస్తారు. గాయాలు, పుండ్లు అయినప్పుడు పసుపును రాస్తుంటే అవి త్వరగా మానుతాయి. మహిళలు పసుపుతో ఫేస్ ప్యాక్‌లను తయారు చేసి ఉపయోగిస్తుంటారు. దీని వల్ల ముఖం అందంగా మారి కాంతివంతంగా ఉంటుంది. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు తొలగిపోతాయి. వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. యవ్వనంగా కనిపిస్తారు. పసుపు కలిపిన పాలను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యలు తగ్గుతాయి.

### పసుపు టీ..

పసుపుతో టీ తయారు చేసి తాగడం వల్ల శరీరంలోని కొవ్వు కరిగి బరువును తగ్గించుకోవచ్చు. పసుపు టీ తయారు చేసేందుకు గాను 1 కప్పు వేడి నీళ్లు, 1 టీస్పూన్ పసుపు, చిటికెడు మిరియాల పొడి, అర చెక్క నిమ్మరసం, తేనె రుచికి సరిపడా తీసుకోవాల్సి ఉంటుంది. ముందుగా వేడి నీటిలో పసుపు, మిరియాల పొడి, నిమ్మరసం వేసి కలపాలి. 2 నిమిషాల పాటు అలాగే ఉంచిన తరువాత తేనె వేసి తిరిగి మళ్లీ ఆ నీళ్లను కలిపి గోరు వెచ్చగా ఉండగానే తాగేయాలి. ఈ పసుపు టీని ఉదయం పరగడుపున తాగాల్సి ఉంటుంది. దీంతో శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. అలాగే పాలలో పసుపు కలిపి తాగడం వల్ల కూడా బరువును తగ్గించుకోవచ్చు. అందుకు గాను ఒక కప్పు గోరు వెచ్చని పాలలో 1 టీస్పూన్ పసుపు, చిటికెడు మిరియాల పొడి, 1 టీస్పూన్ అల్లం రసం, 1 టీస్పూన్ కొబ్బరినూనె లేదా నెయ్యి, కాస్త తేనె వేసి కలిపి వాటిని రాత్రి పూట నిద్రకు ముందు తాగాలి. దీని వల్ల ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. మలబద్ధకం ఉండదు. అధిక బరువు తగ్గుతారు.

# పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యం

**సమస్యలపై దృష్టి సారించని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్.**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య.**

**స్థానిక సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 31న గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి.**

**సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి.**

**13వ ఎంపీటీసీ సిగ్మెంట్ పరిధిలో కొనసాగిన సిపిఎం పాదయాత్ర**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 27/ అక్షరం న్యూస్ : భద్రాచలం గ్రామపంచాయతీకి గత 11 సంవత్సరాలు గా పాలకమండలి లేకపోవడంతో అధికారుల ఇష్టారాజ్యం అయిపోయిందని, పంచాయతీ పరిధిలో ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, గ్రామపంచాయతీకి ఐఏఎస్ అధికారి స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న సమస్యలపై దృష్టి సారించడంలో వైఫల్యం జరుగుతుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం పుల్లయ్య అన్నారు. సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సమరభేరి పాదయాత్రను ఆయన ఈరోజు ప్రారంభించారు. గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యలపై గ్రామ సభ నిర్వహించి నిధులు కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం గ్రామపంచాయతీకి స్పెషల్ ఆఫీసర్ గా వున్న ఐటిడిఏ పిఓ సమస్యలపై దృష్టి సారించాలని అన్నారు.

**అక్టోబర్ 31న సమస్యలపై గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి.. సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి..**

భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 31వ తేదీన గ్రామ పంచాయతీ కార్యాలయం ముట్టడి నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సమస్యలపై దరఖాస్తులు తీసుకొని ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. గ్రామపంచాయతీకి ప్రతి సంవత్సరం కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నా సమగ్రమైన ప్రణాళిక లేకపోవడంతో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయని అన్నారు. కాలనీలలో అవసరమైన చోట డ్రైన్ల నిర్మాణం చేపట్టకపోవడంతో చిన్నపాటి వర్షానికి అనేక ఇండ్లు ముంపుకు గురవుతున్నాయని అన్నారు. డ్రైన్లు, సిసి రోడ్లు, వీధిలైట్లు, మంచినీటి బోర్లు, కల్వర్టులు, తదితర సమస్యలు పాదయాత్ర దృష్టికి వచ్చాయని ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

**జగదీష్ కాలనీ సమస్యలు పరిష్కరించాలి.**
**గిరిజన సంఘం అధ్యక్షులు సోయం జోగారావు.**

13వ ఎంపీటీసీ సిగ్మెంట్ పరిధిలోని జగదీష్ కాలనీ, ఎంపీ కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదివాసి గిరిజన సంఘం పట్టణ అధ్యక్షులు సోయం జోగారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీ ఎంపీ కాలనీ మధ్యలో కల్వర్టు నిర్మాణం కోరుకు గత ఆరు నెలల క్రితం గోడలు కట్టి స్లాబు వెయ్యకుండా వదిలేసారని ఆ కల్వర్టు గోడలపై చెక్కబల్ల వేసుకొని కాలనీవాసులు భయం భయంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ సమస్యపై పలు దఫాలుగా గ్రామపంచాయతీ ఈవో మరియు స్పెషల్ ఆఫీసర్ పిఓకు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. నిత్యం పిల్లలు, వృద్దులు ఆ కల్వర్టుపై ఉన్న బల్లపై నడవడం వల్ల తీవ్రభయంతో ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే ఆ నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జగదీష్ కాలనీలో ఇంటర్నల్ రోడ్లు వేయకపోవడం కొత్తగా అవసరం ఉన్నచోట డ్రైనేజీలు నిర్మించకపోవడంతో చిన్న వర్షానికి కాలనీ ముంపుకు గురవుతుందని ఈ విషయం అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడంలేదని అన్నారు. తక్షణమే జగదీష్ కాలనీలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై సమరభేరి పాదయాత్ర కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు డి సీతాలక్ష్మి, పట్టణ కమిటీ సభ్యులు అంబోజి రత్నం, డి.కనక శ్రీ, కుంజా శ్రీనివాస్, జీవనజ్యోతి, ఎన్ నాగరాజు, అజయ్ కుమార్, కోరాడ శ్రీనివాస్,శాఖ కార్యదర్శులు డి రామకృష్ణ, కాకా రమణ, జి.నాగలక్ష్మి, ఎర్నాగుల నాగమణి, పి ముత్యాలరావు,జి. ఝాన్సీ, పుణ్యవతి, ఎస్కే అలేమా, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు ఏ.జే గౌతమి, వై. పూర్ణిమ దేవి, ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సున్నం ప్రవీణ్, కుంజ విజయ, పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, బేగం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్లన్నీ అస్తవ్యస్తం

**జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న - పట్టించుకోనే నాధుడే లేడు**

**కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గం సంతోషంగా లేదు**

**నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మానే రామకృష్ణ**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ అక్టోబర్ 27 /అక్షరం న్యూస్ : భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు.

నియోజకవర్గ పార్టీ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ సూచన మేరకు భద్రాచలం మండల పార్టీ ఆధ్వర్యంలో. మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై నియోజకవర్గంలో ఉన్న ప్రధాన రహదారి తక్షణమే బాగు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పార్టీ నాయకులు మానే రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో రోడ్లన్నీ విధ్వంసం పాలయ్యాయని, అభివృద్ధి ఆమడ దూరంలో ఉందని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏ వర్గము సంతోషంగా లేదని అన్నారు. నియోజవర్గంలో ఇసుక దోపిడీతో రోడ్లన్నీ పాడైపోయి ప్రజలు నరకయాతన అనుభవిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మీనా మేసాలు లెక్కిస్తుందని అన్నారు, భద్రాచలం పట్టణంలో అసంపూర్తిగా అనేక సమస్యలు విలయతాండవం చేస్తున్నాయని స్థానిక ఐటిడీఏ పి ఓ నిరంతరం వెళ్లే ప్రధాన రహదారి కూడా గుంటల మయం అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కనీసం పట్టింపు లేకుండా జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి శూన్యమని అన్నారుఈ కార్యక్రమంలో మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్, కోలా రాజు,బత్తుల నరసింహులు, అయినాల రామకృష్ణ, బాసిపోయిన మోహన్ రావు, అంబటి కర్ర కృష్ణ, పార్టీ నాయకులు కుందూరి అప్పారావు,కాపుల సూరిబాబు, పసుపులేటి రమేష్, ఇమంది నాగేశ్వరరావు, జక్కం గోపి,కొల్లిపాక శివ, ఆకోజు పృధ్వి, తాండ్ర ప్రసాద్, ఎస్ కె అబ్దుల్ ఖాదర్, చిట్టిమల్ల అనిల్ కుమార్, కల్లూరి శ్రీరాములు,మహిళా నాయకురాలు కావూరి సీతామహాలక్ష్మి,పూజల లక్ష్మి, ప్రియాంక, రవికుమారి కామేశ్వరి,సలోమి, తదితరులు ఉన్నారు

# చెన్నై సూపర్ కింగ్స్ నాయకుడిగా సంజూ శాంసన్!?

వచ్చే ఐపీఎల్‌లో కొన్ని జట్లకు కొత్త కెప్టెన్లు వచ్చే అవకాశం ఉంది. మినీ వేలం తరువాత టీమ్‌లో ఆటగాళ్లను బట్టి.. కొత్త కెప్టెన్ ఎంపిక చేసే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా చెన్నై సూపర్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ వంటి జట్లు కచ్చితంగా కెప్టెన్లను మారుస్తారని ప్రచారం జరుగుతోంది. సంజూ శాంసన్ రాజస్థాన్‌ను వీడడం దాదాపు ఖాయమైంది. వచ్చే సీజన్ ఐపీఎల్‌కు అన్ని టీమ్‌లు రెడీ అవుతున్నాయి. మినీ వేలానికి ముందు ప్లేయర్లపై ఓ అంచనాకు రానున్నాయి. కొన్ని టీమ్‌లు కెప్టెన్లను మార్చే అవకాశం ఉంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌ను మార్చే అవకాశం లేదు. కమ్మిన్స్ నాయకత్వంలోనే సన్‌రైజర్స్ ఓసారి ఫైనల్స్‌కు చేరుకుంది. కమ్మిన్స్‌ను ఎస్‌ఆర్‌హెచ్ మేనేజ్‌మెంట్‌కు పూర్తి నమ్మకం ఉంది. ముంబై ఇండియన్స్‌ను హార్దిక్ పాండ్యా నడిపించనున్నాడు. ఈ సీజన్‌లో పాండ్యా నాయకత్వంలో టాప్-4లో నిలిచింది. 2024 సీజన్‌కు ముందు రోహిత్ శర్మను కాదని.. పాండ్యాకు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. కోల్‌కతా నైట్ రైడర్స్ వచ్చే సీజన్‌కు కొత్త కెప్టెన్‌ను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. ఈ సీజన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అజింక్య రహానే స్థానంలో యువ కెప్టెన్‌ను ఎంపిక చేస్తారని అంటున్నారు. మినీ వేలం తరువాత కెప్టెన్ ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనుంది. ఎలాంటి అంచనాలు లేకుండా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కెప్టెన్‌గా ఎంపికైన రజత్ పాటిదార్.. తొలిసారి ట్రోఫీని అందించాడు. వచ్చే సీజన్‌కు కూడా రజత్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. శ్రేయాస్ అయ్యర్ కెప్టెన్‌గా రాకతో పంజాబ్ కింగ్స్ టీమ్ జాతకం మారిపోయింది. అద్భుతమైన బ్యాటింగ్.. స్ఫూర్తిదాయకమైన నాయకత్వంతో పంజాబ్‌ను ఫైనల్ వరకు తీసుకువచ్చాడు. వచ్చే ఏడాది కూడా అయ్యర్ కెప్టెన్‌గా ఉండనున్నాడు.ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ ఎంపిక చేయాలని ప్లాన్ చేస్తోంది. ఈ సీజన్‌లో అక్షర్ పటేల్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. మినీ వేలం తరువాత ఢిల్లీ కూడా కెప్టెన్సీ విషయంలో నిర్ణయం తీసుకునే ఛాన్స్ ఉంది. రుతురాజ్ గైక్వాడ్‌ను కెప్టెన్‌గా కొనసాగించాలా.. వద్దా.. అని చెన్నై సూపర్ కింగ్స్ ఆలోచిస్తోంది. ఒకవేళ సంజూ శాంసన్‌ను టీమ్‌లోకి తీసుకుంటే అతడికే కెప్టెన్సీ కూడా అప్పగించే అవకాశం ఉంది. ఇతర స్టార్ ప్లేయర్ల ట్రేడ్ జరగకపోతే.. రుతురాజ్ కెప్టెన్‌గా ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించ నున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. గుజరాత్ టైటాన్స్‌ను శుభ్‌మాన్ గిల్ మరోసారి నాయకుడిగా నడిపించనున్నాడు. ఇప్పుడు టీమిండియా కెప్టెన్‌గా ప్రమోట్ అయిన గిల్‌కు గుజరాత్‌కు నాయకత్వం వహించడం కలిసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్సీ మార్పు దాదాపు ఖాయమైంది. సంజూ శాంసన్ టీమ్‌ను వీడే అవకాశాలు ఎక్కువగా ఉండడంతో రియాన్ పరాగ్ లేదా మరో స్టార్ ప్లేయర్‌ను మినీ వేలంలో తీసుకుని కెప్టెన్‌గా నియమించే ఛాన్స్ ఉంది. ఒకవేళ సంజూ టీమ్‌లోనే ఉంటే.. అతనే కెప్టెన్‌గా కొనసాగుతాడు.

## పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సమస్యల పరిష్కారాణికి కృషి..ప్రణవ్...

- గ్రామాల సమస్యలే ప్రధాన ఎజెండాగా సాగిన సమావేశాలు.
- సీనియారిటితో పాటు సిన్సియారిటీ కూడా ముఖ్యమే..
- కార్యకర్తలకు ప్రజల సమస్యలపై దిశా-నిర్దేశం చేసిన పీపుల్ లీడర్..
- కోవర్ట్ రాజకీయాలపై,గ్రూప్ రాజకీయలపై పూర్తి నివేదిక ఉంది.
- కార్యకర్తలకు అండగా ఉంటా..
- గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలి.



కరీంనగర్/ఇల్లందకుంట/అక్టోబర్ 27/అక్షరం న్యూస్:

గ్రామాల్లో సమస్యలపై ఎక్కడా రాజీపడవద్దని,సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధిగా ఉందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం రోజున పల్లె పల్లెకు ప్రణవ్ కార్యక్రమం ద్వారా ఇల్లందకుంట మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో సుడిగాలి పర్యటన చేశారు.పర్యటనలో భాగంగా మండల వ్యాప్తంగా 6,28,000/- విలువ చేసే 19 సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామాల్లోని లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు త్వరితగతిన బ్యాంక్ లో డిపాజిట్ చేసుకోవాలి కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తుందని ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందని,పదేళ్లనుండి ఎదురుచూసిన ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత సన్న బియ్యం,రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ పథకం పెంపులాంటి పథకాలు ప్రజల్లో మంచి ఆదరణ వచ్చాయని,అలాగే నూతన రేషన్ కార్డులు,నంబర్ ఆడిషన్స్,మహిళలకు ఉచిత బస్ రవాణా సౌకర్యం లాంటివి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని,ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందిందని ఇది జనాల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.కోవర్ట్,గ్రూప్ రాజకీయాలకు తావు లేకుండా కష్టపడి పనిచేస్తే ఎంపీ,ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏ విధంగా జిల్లాలో మొదటి స్థానంలో వచ్చామో రాబోయే స్థానిక పోరులో హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ పార్టీ శ్రేణుల కృషితో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఇల్లందకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామాల కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**రోడ్డు,ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ప్రణవ్..**

ఇల్లందకుంట మండల పర్యటనలో భాగంగా హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ వొడితల ప్రణవ్ పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.పనులు ఎలా జరుగుతున్నాయి,ప్రభుత్వం నుండి పూర్తి సహకారం అందిస్తామని ఎలాంటి ఆలస్యం చేయకుండా సకాలంలో పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను కోరారు.పలువురు వృద్ధులు ప్రణవ్ ను చూసి ఆయన్ను కలవడానికి ఉత్సాహం చూపెట్టారు.వారి తాత వొడితల రాజేశ్వర్ రావు తో ఉన్న అనుభవాలను ప్రణవ్ తో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల నాయకులు పాల్గొన్నారు.

## ఆనాటి సీన్ ఇప్పటికీ గుర్తుంది

**బాహుబలి నిర్మాణంపై రాజమౌళి**




బాహుబలి రెండు పార్టులను కలిపి ఒకే సినిమాగా తీసుకువస్తున్న క్రమంలో ఈ రీ రిలీజ్ సినిమాకు భారీ క్రేజ్ వస్తోంది. రెండు పార్టులను కలపడంతో పాటు కొన్ని కొత్త సీన్లను కూడా యాడ్ చేసినట్టు తెలుస్తోంది. ఇక మూవీని ప్రమోట్ చేయడానికి రాజమౌళి, ప్రభాస్, రానా రెడీ అయిపోయారు. ఈ ముగ్గురూ కలిసి తాజాగా ఓ ఇంటర్వ్యూలో సందడి చేశారు. బాహుబలి సమయంలోని చాలా విషయాలను పంచుకున్నారు. తాజాగా ఇందుకు సంబంధించిన ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో ప్రభాస్ మాట్లాడుతూ.. పదేళ్లు అవుతోంది కదా.. మీకెలా అనిపిస్తోందని అడిగాడు. తనకు ఇప్పటికీ కొన్ని సీన్లు అలాగే మైండ్ లో ఉండిపోయాయని తెలిపాడు జక్కన్న. మరీ ముఖ్యంగా కట్టప్ప బాహుబలిని చంపడానికి కత్తి పట్టుకున్న టైమ్ లో ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్లు ఇప్పటికీ తన మైండ్ లో ఉండిపోయాయన్నాడు. అలాగే భళ్లాల దేవుడి విగ్రహాన్ని పైకి లేపే సమయంలో చేతులు వణికాయంటూ ప్రభాస్ గుర్తు చేసుకున్నాడు. ఇక ప్రభాస్ సభలో తల నరికే సీన్ గురించి కూడా మాట్లాడుకున్నారు. ఆ సీన్ మూడో రోజు ప్రభాస్ తల నరుకుతాడని రానా గుర్తు చేశాడు. అవును అది ఆ సీన్ లో చాలా బాగుంటుంది అన్నాడు రాజమౌళి. అవును అది మాట్లాడుకోవడానికి బాగుంది కానీ అంటూ ప్రభాస్ అన్నాడు. అంతకు మించి ప్రోమోలో చూపించలేదు. ముగ్గురూ ఇందులో సరదాగా మాట్లాడుకున్నారు. ఈ ఇంటర్వ్యూ బ్లాస్ట్ కావడం ఖాయం అంటున్నారు ఫ్యాన్స్. 'బాహుబలి: ది ఎపిక్' టైటిల్‌తో ఈ నెల 31న విడుదల కానుంది. ఈ సందర్భంగా ప్రభాస్, రానా స్పెషల్ ఇంటర్వ్యూలో సందడి చేశారు. షూటింగ్ జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఓ కీలక సన్నివేశం గురించి రాజమౌళి ప్రస్తావించగా.. 'ఇప్పుడు బాగానే ఉంది. కానీ, అప్పుడు..' అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. తాజాగా ప్రోమో విడుదలైంది. పూర్తి వీడియో త్వరలోనే రిలీజ్ కానుంది.

# విద్యార్థుల కోసం రామగుండం కమీషనరేట్ పోలీస్ ఓపెన్ హౌస్

- పోలీసు విధులపై ప్రత్యక్ష అవగాహనలి
- విద్యార్థుల ను ఆకట్టుకున్న డాగ్ స్క్వాడ్ ప్రదర్శన
- సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త ఉండాలి...



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్., ముఖ్య అతిథిగా పాల్గొని మంచిర్యాల డిసిపి భాస్కర్ ఐపిఎస్ ., పెద్దపల్లి డిసిపి కరుణాకర్ లతో కలిసి ఓపెన్ హౌస్ కార్యక్రమం ప్రారంభించారు.విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంచేందుకు గోదావరిఖని పట్టణంలో ని వివిధ కళాశాల, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు దాదాపు 1000 మంది ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు ప్రజా రక్షణ, భద్రత సంబందించిన పోలీసు చట్టాల గురించి, పోలీసు విధులపై, షీ టీమ్స్, భరోసా సెంటర్స్ గురించి, కమ్యూనికేషన్ సిస్టం గురించి ఫింగర్ ప్రింట్ డివైస్ ల వల్ల కలిగే ఉపయోగాల గురించి, బీడీ టీమ్ ఎక్విప్మెంట్, డాగ్ స్క్వాడ్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, రోడ్డు ప్రమాదాలు స్పీడ్ లేజర్ గన్, ట్రాఫిక్ రూల్స్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి మరియు సైబర్ నేరాల గురించి పోలీసులు ఉపయోగిస్తున్న సాంకేతికత గురించి, షీటీమ్, భరోసా, గంజాయి ఇతర మత్తు పదార్థాలకు సంబంధించిన కిట్, తదితర స్టాల్స్ ఏర్పాటు చేసి సంబంధిత అధికారులు సిబ్బంది విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ జా మాట్లాడుతూలి పోలీస్ అమరవీరుల త్యాగాల సంస్మరణ వారోత్సవాల లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనర్లు పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతు ందని దానిలో భాగంగా ఈరోజు కమిషనరేట్ హెడ్ క్వార్టర్ లో లిఓపెన్ హౌస్లి కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, పోలీసులు కేవలం నేరస్థులను పట్టుకోవడానికే కాదు, సమాజంలో శాంతి భద్రతలు, చట్టపరమైన అవగాహన పెంపు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. దానిలో భాగంగా ప్రతి విద్యార్థి పోలీస్ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో, సమాజంలో భద్రత ఎలా సాధ్యమవుతుందో తెలుసుకోవాలని సూచించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థులకు ప్రజల రక్షణ, భద్రత, మహిళ భద్రత, నేరాల నియంత్రణ నేరస్థుల పట్టుకోవడం కోసం పోలీసులు చేస్తున్న విధుల గురించి అవగాహనా కల్పించడం జరిగింది. అదేవిదంగా ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలు సైబర్ మోసాలు ఎలా జరుగుతున్నాయో,సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది అన్నారు. పోలీసు చట్టాలు పోలీసులు ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా రాంగ్ రూట్లో వస్తే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి హెల్మెట్ పెట్టుకోకపోతే ఎలా ప్రమాదాలు జరుగుతున్నాయి. తదితర అంశాల గురించి విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బాలికలు మహిళల రక్షణకు ఏర్పాటుచేసిన భరోసా కేంద్రం యొక్క సేవల గురించి షీ టీమ్స్ పని తీరు, ఉండే వివిధ యాప్ ల గురించి అవగాహన కల్పించడం జరిగింది. గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది అన్నారు.

లిస్నిఫర్ డాగ్స్ తమ ప్రతిభతో ఆకట్టుకోగా, విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. విద్యార్థుల్లో చట్టపరమైన అవగాహన పెంపు, పోలీస్ వ్యవస్థపై సానుకూల దృక్పథం కలిగించే లక్ష్యంతో కమీషనరేట్ పోలీస్ చేపట్టిన ఈ ఓపెన్ హౌస్ విద్యార్థులను ఉత్సాహపరిచింది.లి

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, ఆర్ ఏ సి పి ప్రతాప్, సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి, రామగుండము సి ఐ ప్రవీణ్ కుమార్ , కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ రాం ప్రసాద్, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ చంద్ర శేఖర్ గౌడ్ , ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ ఐ లు దామోదర్ శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్,షీ టీమ్స్ ఎస్ ఐ లు , రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు పోచలింగం, ఆర్ ఎస్ ఐ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టిపిసి అధికారిపై సస్పెన్షన్ ఎత్తివేకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం అధికారుల సంఘం (నియర్) గేట్ మీటింగ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ ఎన్టిపిసి డిప్యూటీ జనరల్ మేనేజర్ రాజ్ కుమార్ సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయకపోతే ఆందోళన మరింత ఉధృతం చేస్తామని అధికారుల సంఘం అధ్యక్షులు మహేందర్ హెచ్చరించారు. సోమవారం సాయంత్రం ప్లాంట్ మెయిన్ గేట్ పంచింగ్ పాయింట్ వద్ద జరిగిన గేట్ మీటింగ్లో ఆయన ప్రసంగించారు. గత పది రోజులుగా శాంతియుతంగా ఆందోళన నిర్వహిస్తున్నామని అన్నారు. యాజమాన్యం సానుకూల దృక్పథంతో అధికారి పై సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు. చర్చల ద్వారా సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. గత 18 రోజులుగా సస్పెన్షన్ లోనే ఉన్న అధికారి కుటుంబం గురించి ఆలోచించాలని అన్నారు. ఈ విషయంలో అధికారులంతా కలిసికట్టుగా పోరాటం చేయాలని సూచించారు. ఎన్ టి పి సి రామగుండం తెలంగాణ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 176 మెగా వాట్ల సోలార్ పవర్ స్టేషన్ లో ఈ నెల 9న జరిగిన ప్రమాదంలో ఒక కాంట్రాక్ట్ కార్మికుడు వాటర్ క్యాన్ దింపుతుండగా మీద పడి మృతి చెందాడు. ఈ సంఘటనపై ఎన్టిపిసి యాజమాన్యం తక్షణమే స్పందిస్తూ సంబంధిత ఇంజనీరింగ్ ఇంచార్జ్ డీజీఎం రాజ్ కుమార్ ను సస్పెండ్ చేసింది. ఈ సంఘటనపై అధికారులతో ఎంక్వైరీ కమిటీ వేసింది. అయితే రామగుండం ఎన్టిపిసి అధికారుల సంఘం నియర్ ఈ విషయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. సస్పెన్షన్ ఎత్తివేయాలని నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గేట్ మీటింగ్లో అధికారుల సంఘం కార్యదర్శి నితీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మంతా తుఫాన్ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/అక్టోబర్-27(అక్షరం న్యూస్)

బంగాళాఖాతంలో జిల్లాలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మోంతా తుఫాను ఈ నెల 27, 28, 29 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ముస్తాబాద్ మండల మండల తహసీల్దార్, ఐకేపీ ఏపీఎం,మండలం వ్యసాయ అధికార్లు ఒక సంయుక్త ప్రకటన విడుదల చేశారు

తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులు వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలని, అదే విధంగా కోసిన వరి పంటలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించడం గానీ కుప్పలు వేయడం గానీ చేయాలన్నారు.

1) ఇప్పటికే ధ్యానం కొనుగులు కేంద్రంలకు వచ్చి తూకం వేసినా వాటిని వెంటనే రైస్ మిల్లు లకు తరలించాలన్నారులోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చేపల వేటకు, పశువులను ఏరులలోకి, చెరువుల్లోకి తీసుకువెళ్లొద్దన్నారు. ప్రజలు అత్యవసరమైతే తప్పా ప్రయాణాలు చేయాలని, రాత్రి వేళల్లో వర్ష ప్రభావంతో వచ్చే వరద ఉధృతిని అంచనా వేసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ ఉపకరణాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు

## పొట్యాల మద్దిర్యాల గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గం మండలం పొట్యాల, మద్ధిర్యాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను గౌరవ రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రైతుల శ్రమకు న్యాయమైన ధర లభించేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రతి గ్రామంలో రైతులకు సౌకర్యవంతంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ప్రత్యేక వైద్యశిబిరం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /అక్టోబర్ -27(అక్షరం న్యూస్ )

ముస్తాబాద్ మండల కేంద్రం లోని సాంఘిక సంక్షేమ గురుకుల(బాలురు)పాఠశాలలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పోతు గల్ మండల వైద్య అధికారిని ఆఫిజా ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పరీక్షించి, మందులు అందజేశారు.: ఈ సందర్భంగా వైద్యులు ఆఫిజా మాట్లాడుతూ విద్యార్థులు మంచి పౌష్టికాహాన్ని తీసుకోవాలన్నారు విద్యార్థులు భోజన సమయంలో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు ఎత్తుకు తగిన బరువు, జ్వరం, జలుబు, దగ్గు, కళ్ళ పరీక్షలు నిర్వహించారు. అనంతరం పరీక్షలు చేసి మందులు అందచేసారు సీజనల్ వ్యాధులపై న్యూట్రిషన్ పౌష్టికాహారం లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మండల వైద్యాధికారిణి. అఫీజా తో హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్, ఏ ఎన్ ఎం రేణుక, ఆశా లు పాల్గొన్నారు

## వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్

### -ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్



చొప్పదండి/ కరీంనగర్, అక్టోబర్ 27 (అక్షరం న్యూస్ )

మండలంలోని కోనేరుపల్లె, కాట్నపల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్, చిట్యాలపల్లి, దేశాయిపేట, మంగళపల్లి, చాకుంట గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ మునిగాల రాజేందర్ ప్రారంభించారు. వరి కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ఎటువంటి కటింగ్ లేకుండా రైతుల పంటను కొనుగోలు చేయాలని, వారు పండించిన చివరి గింజ వరకు కొనేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సేవా రంగంలోఎన్టీపీసీ మహిళల ప్రతిభ

- చంద్రకళతోపాటు పలువురు మహిళలకు అభినయ సత్కారం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సేవా రంగంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలోని ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ, గత 25 ఏళ్లుగా సామాజిక సేవలో చేస్తున్న కృషిని గోదావరిఖనిలోని అభినయ కల్చరల్ ఆర్ట్స్ ప్రతినిధులు అభినందించారు. ఈనెల గోదావరిఖని ఆర్సీఓఏ క్లబ్ ఆడిటోరియంలో అభినయ కల్చరల్ ఆర్ట్స్ సంస్థ ఈనెల 26న అభినయ కల్చరల్ ఆర్ట్స్ “42వ కాళోత్సవాలు- 2025” కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకల్లో గోలివాడ చంద్రకళ సేవలను కొనియాడుతూ... ఆమెను“మదర్ థెరిస్సా ప్రతిభా సేవా రత్న” అవార్డుతో ప్రతినిధులు సత్కరించారు. అలాగే ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన బిల్ల శ్రీదేవి, కంది సుజాత, మందల రమాదేవి చేస్తున్న సామాజిక సేవలను కూడా అభినందిస్తూ ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా అభినయ కల్చరల్ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేణికుంట్ల మాట్లాడుతూ... సేవా రంగంలో విశిష్టమైన సేవలందిస్తున్న మహిళలను గుర్తించి గౌరవించడమే సమాజ ప్రగతికి దారితీస్తుందని తెలిపారు.

## వెల్ఫేర్ బోర్డ్ ద్వారానే కార్మికులకు బెనిఫిట్స్ అందించాలి

**బిబివేల్పుల కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి**




జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

అంతర్గాం మండలంలోని బ్రాహ్మణపల్లి లో రోరోజు భవన నిర్మాణ కార్మికుల సమావేశం మండల అధ్యక్షులు దొంతుల పోషం అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా వేల్పుల కుమారస్వామి హాజరై మాట్లాడుతూ కార్మికులు కుడబెట్టుకున్న వెల్ఫేర్ బోర్డ్ నిధులు 364 కోట్ల రూపాయలు దొంగచాటుగా ఊరు పేరు లేని ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పారని అన్నారు. దీని ద్వారానే సహజ మరణానికి, ప్రమాదంలో మరణించిన వారికి అదేవిధంగా పాక్షిక, శాశ్వత అంగవైకల్యం చెందిన కార్మికులకు ఇవ్వాలనే నిర్ణయం సరైంది కాదన్నారు. గతంలోలాగ కార్మికులకు రావాల్సిన బెనిఫిట్స్ అన్ని కూడా వెల్ఫేర్ బోర్డు ద్వారానే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు నిధులు అప్పచెప్పడం అంటేనే కార్మికుల సొమ్ము దోచుకోవడానికి మార్గం ఏర్పాటు చేసుకోవడం అన్నారు. ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పిన 364 కోట్ల రూపాయలు తిరిగి వెల్ఫేర్ బోర్డులో జమ చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం గ్రామ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

అధ్యక్ష కార్యదర్శులు గా కండ్లే సునీత,కండ్లే శంకర్,కోశాధికారిగా శనిగారపు నాగలక్ష్మి, ఉపాధ్యక్షులుగా హరీష్,సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్,కమిటీ సభ్యులు గా భారతి, దర్మేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈసమావేశంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తుంగపిండి మల్లేష్, సీఐటీయూ మండల కన్వీనర్అడారి నర్సింగరావు లతో పాటు సుమారు 30 మంది కార్మికులు పాల్గొన్నారు.

## వైయస్సార్ నగర్ సమీపంలో బార్, బెల్ట్ షాప్ లు పెట్టొద్దు

**ఐటీడీఏ పిఓకు వైయస్సార్ నగర్ వాసులు వినతి**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 27 /అక్షరం న్యూస్ :**

పట్టణంలోని ఐటీడీఏకు ఎదురుగా ఉన్న వైయస్సార్ నగర్ సమీపంలో బార్ మరియు బెల్ట్ షాపులు ఉండటం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని ఈ క్రమంలో ఈ ప్రాంతంలో వీటిని ఇక్కడి నుంచి ఎత్తివేయాలని కోరుతూ భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ బి.రాహుల్ ఐఏఎస్ కు వైయస్సార్ నగర్ వాసులు సోమవారం ఐటీడీలో జరిగిన గిరిజన దర్బార్లో వినతి పత్రం అందజేశారు. గుడి, బడి పక్కనే ఉన్నా ఈ ప్రాంతంలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయని పిఓ దృష్టికి తీసుకువచ్చారు. గిరిజన మ్యూజియం ఇటీవల ఆధునికరించడం జరిగిందని ఈ ప్రాంతంలో యాత్రికులు, భక్తులు, విద్యార్థినీ విద్యార్థులు, స్థానికులు నిత్యం సంచరిస్తుంటారని మద్యం దుకాణాలు ఈ ప్రాంతంలో ఉండటం వల్ల అందరూ ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ఈసారి బార్,బెల్ట్ షాపులు ఇక్కడి నుంచి ఎత్తివేయాలని పి.ఓకు విన్నవించారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పిఓఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు దల్లి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తోటమల్ల బాలయోగి, కార్యదర్శి కటారి కృష్ణారావు, గౌరవ సలహాదారులు జి. రవి, తోకల చిన్న పాపయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## అందర్నీ కోల్పోయి అనాధగా మారిన సాద్విన్ కుమార్ కి సహాయం



చొప్పదండి/ కరీంనగర్,అక్టోబర్ 27 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని రాగంపేట గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న సాద్విన్ కుమార్ తండ్రి మరణించి అనాధ అయిన విషయాన్ని తెలుసుకొని దీకొండ త్రిష్మా సాయి (తండ్రి పేరు రాజేశం )తనవంతుగా రెండువేల రూపాయలు, రాగంపేటలో పూర్వం కార్యదర్శి గా సేవలు చేసిన శ్రీకాంత్ 2 వెల రూపాయలను అందజేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ ను చూసి స్పందించి రాగంపేట గ్రామానికి వచ్చి తన వంతు సహాయంగా 2000 రూపాయలు మరియు రాగంపేట గ్రామ మాజీ కార్యదర్శి శ్రీకాంత్ 2000 రెండు వేల రూపాయలు కలిపి మొత్తం 4000 రూపాయలను సాద్విన్ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా దీకొండ రాజేశం మాట్లాడుతూ మా వంతు సహాయంగా మీకు ఇంకా బుక్స్ కానీ, విద్యకు సంబంధించి ఏ అవసరాలు ఉన్న మా దృష్టికి తీసుకొస్తే మేము మా వంతు సహాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దీకొండ వెంకటయ్య, ఉద్యమ కవి గాయకులు సాంస్కృతిక సేన జిల్లా ఉపాధ్యక్షులు గసికంటి కుమార్, ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు దీకొండ కుమారస్వామి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు రమణ సాయి, మాజీ వార్డు సభ్యులు దీకొండ ప్రభాకర్, దీకొండ మారుతి, కూటికల అంజనీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం



జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 27 పెద్దపల్లి జిల్లా

అక్షరం న్యూస్

పాలకుర్తి, అంతర్గాం మండలం లలో పాలకుర్తి, మద్దిర్యాల, పొట్యాల గ్రామంలో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్ తో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి కాంగ్రెస్ పార్టీ నాయకులతో రైతులతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఏం ఎస్ రాజ్ ఠాగూర్ ప్రారంభించారు.

పాలకుర్తి, అంతర్గాం మండల కేంద్రంలోని పాలకుర్తి, మద్దిర్యాల, పొట్యాల గ్రామంలో, తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రామగుండం నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ , వారి సతీమణి శ్రీమతి మనాలి ఠాకూర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును వివరించారు. ప్రభుత్వం రైతుల శ్రమను గౌరవిస్తూ, వారికి న్యాయమైన మద్దతు ధర అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నదని చెప్పారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను విక్రయించగలిగే విధంగా అన్ని సదుపాయాలు కల్పించనున్నామని హామీ ఇచ్చారు.

అలాగే,అంతర్గాం, పాలకుర్తి మండల ప్రాంతం పచ్చని ధాన్య గోదాముగా పేరు తెచ్చుకోవాలంటే రైతులు సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. పంటల ఉత్పత్తి పెంపుతో పాటు, ప్రభుత్వం అందించే రైతు బంధు, రైతు భీమా, సమగ్ర నీటి సదుపాయాలు, విత్తనాలు మరియు ఎరువుల సబ్సిడీలు వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

లిమనాలి ఠాకూర్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళలు వ్యవసాయ రంగంలో తీసుకుంటున్న పాత్రను ప్రశంసించారు. మహిళా రైతులు సమూహాలుగా ఏర్పడి వ్యవసాయ ఆధారిత వ్యాపారాలను అభివృద్ధి పరచుకోవాలని, తద్వారా కుటుంబ ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి,అంతర్గాం మండల అధికారులు, పౌరసరఫరాల సంస్థ ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, స్థానిక రైతులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు తాగునీరు, విశ్రాంతి వసతులు, తూకం యంత్రాలు మరియు సాంకేతిక సహాయ సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు.

రైతుల కృషి తెలంగాణ భవిష్యత్తుకు మూలస్తంభమని పేర్కొంటూ, రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుండి పనిచేస్తుందని ఎం.ఎస్. రాజ్ ఠాకూర్

స్పష్టం చేశారు. కార్యక్రమం అనంతరం ఆయన స్థానిక రైతులతో సంభాషించి, వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

# అర్హులైన పేదలందరికీ, డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలి

- నిరుపేదలకి స్థలం లేని వారికి స్థలాన్ని కేటాయించి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి.
- ఇందిరమ్మ ఇల్లు మంజూరైన వారికి వెంటనే బడ్జెట్ రిలీజ్ చేసి ప్రారంభం చేయాలి.
- ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ లను నిరుపేదలకు ఇవ్వాలి.
- సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు సిపిఐ ఎం యల్ మాస్ లైన్ పార్టీ ధర్నా.
- ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్స్ నిరుపేదలకు ఇవ్వకపోతే, సిపిఐ ఎం యల్ మాసలైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలను గుర్తించి స్వాధీన పరుచుకుంటాం.
- సిపిఐ ఎం యల్ మాసలైన్ పార్టీ భద్రాచలం కల్పన జిల్లా నాయకురాలు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్టోబర్ 27/ అక్షరం న్యూస్ : పట్టణం లో ఉన్న నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పేదలకు స్థలాన్ని కేటాయించాలని ఇతర డిమాండ్స్ తో ఈరోజు సిపిఐ ఎం యల్ మాసలైన్ పార్టీ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి కల్పన మాట్లాడుతూ. భద్రాచలం పట్టణంలో పేదలుగా నిరుపేదలుగా ఉన్నటువంటి వారందరినీ గుర్తించి వారికి నీడ నీ ఇవ్వాల్సినంత అవసరం ప్రభుత్వానికి ఉందని ఆమె గుర్తు చేశారు. నిరుపేదలకు కనీసం కట్టుకోవడానికి స్థలం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిని గుర్తించి ఐదు సెంట్ల భూమిని వారికి కేటాయించి ఇందిరమ్మ ఇల్లుని నిర్మించాలని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లులు కట్టి ఖాళీగా వదిలేయడం వలన అనేక అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారుతుందని పేదలను గుర్తించి డబల్ బెడ్ రూమ్ ని కేటాయించాలని ఆమె ప్రభుత్వ అధికారుల్ని కోరారు. ఎవరు అధికారంలో ఉంటే వారి పార్టీ సంబంధించిన కార్యకర్తలు మాత్రమే డబల్ బెడ్ రూములు గాని ఇందిరమ్మ ఇల్లు గాని మంజూరు చేస్తున్నారు అసలైన నిరుపేదలకి అన్యాయం జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీకి సంబంధించిన నాయకులకు కాకుండా నిరుపేదలను గుర్తించాల్సిన అవసరం ప్రభుత్వ అధికారులు ప్రజాప్రతిని రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని ఆమె గుర్తు చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించిన వారు కొంతమంది గుత్తాగా అమ్ముకుంటున్నారని వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని డబల్ బెడ్ రూమ్ ఇప్పిస్తామని కొంతమంది నాయకులు మధ్యతరగతి కుటుంబాల దగ్గర నుండి డబ్బులు చేస్తున్నారని వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. నిరుపేదల్ని గుర్తించకుండా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తే సిపిఐ ఎం యల్ మాసలైన్ పార్టీ ఆధ్వర్యంలో నిరుపేదలని గుర్తించి ఖాళీగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను స్వాధీనం చేసుకొని అర్హులైన పేద ప్రజలకు పంచి పెడతామని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను పంచుతామని ప్రభుత్వాధికాలని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో. సిపిఐ ఎం యల్ మాసలైన్ పార్టీ భద్రాచలం డివిజన్ నాయకులు మునిగేలా శివ ప్రశాంత్, దాసరి సాయన్న, నారాయణ, నరసింహారావు నాగమణి షకీరా ప్రసాద్ పద్మ రుక్మి మల్లయ్య వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చొప్పదండి పట్టణం లోని శ్రీనివాస్లు పేరు గల వారందరు అంతా కలయిక

చొప్పదండి /కరీంనగర్ అక్టోబర్ 27( అక్షరం న్యూస్)

చొప్పదండి పట్టణం లోని శ్రీనివాస్ అనే పేరు గల వారు అందరూ ఆదివారం రోజున ఎన్టీఆర్ చౌరస్తా లో కలుసుకున్నారు.

ఆచార్య శ్రీనివాస దైవజ్ఞ ఆధ్వర్యంలో ఊరూరా శ్రీనివాసుల సమావేశాల ఏర్పాటు గురించి పేద శ్రీనివాసులను గుర్తించి, వారికి శ్రీనివాసులందరి కాంట్రీబ్యూషన్ తో సహాయం అందించడం గురించి,మరికొన్ని సేవా కార్యక్రమాలు రూపకల్పన చేయడం గురించి,అన్నీ జిల్లాల శ్రీనివాసుల సమావేశాలు పూర్తిగావించడం గురించి తెలియ చేశారు. భవిష్యత్తులో మనమంతా శ్రీనివాసులమ్ గ్రూపులు 1 నుండి 20 వరకు గల గ్రూపు సభ్యులందరి సహకారంతోఅందరికీ వీలుగా ఉండే సమయంలో రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు గురించి కొన్ని లక్షల శ్రీనివాసులతో కొన్ని వందల ఎకరాల్లో సమావేశం ఏర్పాటు చేయడం గురించి చర్చించారు. జిల్లాల వారీగా,మండలాల వారీగా ఆసక్తి కలిగిన వారితో ఒక కార్యాచరణ టీమ్ వర్క్ చేయుట గురించి రాష్ట్ర స్థాయి బాడీ ఏర్పాటు గురించి, వివరించారు. ఆసక్తి కలిగిన ఇతర జిల్లాల వారీగా మండలాల వారీగా ముందుకు వచ్చే వారితో క్రొత్త సమావేశాలు ఏర్పాటు గావించడం జరుగుతుందని తెలియ చేశారు.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609